## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

నిరంతర వార్తా ప్రవాహం
# జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
RNI NO:APTEL16151
Save Farmers
JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:277 | శనివారం మే 09, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

## బెంగాల్‌లో తొలి భాజపా సీఎంగా
# సువేందు అధికారి



భాజపా శాసనసభాపక్ష నేతగా సువేందు అధికారి ఎన్నికయ్యారు. కోల్‌కతాలో అమిత్‌షా సమక్షంలో భాజపా శాసనసభాపక్ష సమావేశం జరిగింది. సమావేశం అనంతరం సువేందును బెంగాల్ కొత్త ముఖ్యమంత్రిగా అమిత్ షా ప్రకటించారు. రేపు బెంగాల్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరనున్నట్లు తెలుస్తోంది. ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్‌షా, ఇతర కేంద్ర మంత్రులు హాజరయ్యే అవకాశం ఉంది.

**కౌన్సిలర్ స్థాయి నుంచి..**

సువేందు 1970 డిసెంబరు 15న తూర్పు మేదినీపుర్‌లోని కర్కులీలో జన్మించారు. ఎంఏ చదివారు. ఆయనది రాజకీయ నేపథ్యమున్న కుటుంబం. తండ్రి సిసిర్ అధికారి ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేశారు. యూపీఏ హయాంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రిగానూ ఉన్నారు. సువేందు 1995లో తొలిసారి కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్‌గా గెలిచారు. 1998లో తండ్రితో కలిసి టీఎంసీలో చేరారు. సువేందు 2006-09 మధ్య రాజకీయాల్లో బాగా ఎదిగారు. 2006లో తొలిసారి కొంటాయి (దక్షిణ) నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచారు. పేజి 2లో ▶

# దక్కిన మెజార్టీ..
## విజయ్ 'సర్కార్' లైన్ క్లియర్..!



మిగతాది 2లో

- తమిళనాట గత మూడురోజులుగా సాగుతున్న రాజకీయ అనిశ్చితికి ఎట్టకేలకు తెరపడినట్లే కన్పిస్తోంది
- ప్రభుత్వ ఏర్పాటు కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తోన్న టీవీకే అధినేత విజయ్ .. చిన్న పార్టీలతో విస్తృతంగా సంప్రదింపులు జరిపారు
- ఈ క్రమంలోనే టీవీకే కు మద్దతిచ్చేందుకు వామపక్షాలతో పాటు, వీసీకే సమ్మతించాయి.

# హంటావైరస్..
## భారత్‌కు తక్షణ ముప్పు లేదు - NIV



మిగతాది 2లో

ముఖ్యంగా నౌకా సిబ్బందిలో ఇద్దరు భారతీయులు ఉండటం మరింత ఆందోళనకు కారణమవుతోంది.

## బెంగాల్ రాజకీయాల్లో
# బిజెపి శకం

- రాష్ట్ర సీఎంగా సువేందు అధికారి
- శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నిక
- అమిత్ షా సమక్షంలో ఎమ్మెల్యేల భేటీ
- నేడు సీఎంగా సువేందు ప్రమాణ కార్యక్రమం
- ప్రధాని మోదీ, అమిత్ షా, తదితర దిగ్గజాల హాజరు



మిగతాది 2లో



# మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి మా బాధ్యత



**పాత ఆటోలను రెట్రో ఫిట్టింగ్‌తో ఎలక్ట్రిక్‌గా మారుస్తాం**

**సర్ కుట్రలను మనమంతా కలసికట్టుగా ఎదుర్కోవాలి**

**హజ్ యాత్రికుల బస్సులకు సిఎం రేవంత్ పచ్చజెండా**

తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నాంపల్లిలో హజ్ యాత్రికుల బస్సులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ.. మైనారిటీల వాటాను వారికి అందించడంలో ప్రభుత్వం వెనకడుగు వేయబోదని హామీ ఇచ్చారు. గత ఏడాది హజ్ యాత్రకు వెళ్లిన సమయంలో జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది మృతి చెందిన ఘటనను సీఎం గుర్తు చేసుకున్నారు. ఆ విపత్కర సమయంలో ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందించి, మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం అందించి ఆదుకుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వైట్ కాలర్ ఉద్యోగాల కంటే బ్లూ కాలర్ జాబ్స్‌కు డిమాండ్ ఎక్కువగా ఉందన్నారు. 2లో

## క్రెడిట్ చోరీకి వైకాపా బాగా అలవాటు పడిపోయింది:



విశాఖపట్నం: క్రెడిట్ చోరీకి వైకాపా బాగా అలవాటు పడిపోయిందని విశాఖ ఎంపీ శ్రీభరత్ విమర్శించారు. శుక్రవారం విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం వైకాపాకు ఇష్టం ఉండదు. రాష్ట్రాభివృద్ధికి అడ్డుపడుతూ ఆ పార్టీ కుట్రలు పన్నుతోంది. ఏ అభివృద్ధి జరిగినా గతంలో తామే చేసినట్లు నాటకమాడుతోంది. విశాఖకు భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. గూగుల్ సమీపంలోని స్థలాలనే మరికొన్ని సంస్థలు కోరుతున్నాయి. పేజి 2లో ▶

## లంచం తీసుకొని పట్టుబడ్డ తపాలా ఇన్‌స్పెక్టర్.. సినీ ఫక్కీలో అరెస్టు



వనపర్తి: ఉద్యోగుల నుంచి లంచం తీసుకుని పారిపోయిన వనపర్తి తపాలా శాఖ ఇన్‌స్పెక్టర్ గోపినాథ్‌ను సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. ఈ ఘటన గురువారం రాత్రి వనపర్తి జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. సీబీఐ అధికారుల కథనం ప్రకారం... తపాలా సిబ్బంది గ్రామాల్లో అదనపు విధులు నిర్వహించారు. పేజి 2లో ▶

## ఆపదలో అండగా...
## సేవల్లో మిన్నగా రెడ్‌క్రాస్



అవసరంలో ఆదుకునే చేయి... రెడ్‌క్రాస్ సేవా స్ఫూర్తి
ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

సమాజంలో ఆపద సమయంలో ముందుండి సేవలు అందిస్తూ మానవత్వానికి ప్రతీకగా నిలుస్తున్న సంస్థ రెడ్‌క్రాస్ అని, అవసరంలో ఉన్నవారికి అండగా నిలబడటం, విపత్తుల సమయంలో సాయం అందించడం, రక్తదానం వంటి కార్యక్రమాల ద్వారా రెడ్‌క్రాస్ విశిష్ట సేవలు అందిస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా మానవతా సేవలకు ప్రతీకగా నిలిచిన రెడ్‌క్రాస్ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూనాంట్ జయంతి సందర్భంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవ వేడుకలు విజయవాడలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో శుక్రవారం ఘనంగా జరిగాయి. పేజి 2లో ▶

## నారాయణపూర్ జిల్లాలో మావోయిస్టుల డంప్ స్వాధీనం



చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలోని టోకే అడవుల్లో మావోయిస్టుల డంప్‌ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. బీఎస్ఎఫ్, పోలీసు బలగాలు సంయుక్త ఆపరేషన్‌లో పెద్ద ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రి, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నాయి. వీటిలో 315 బోర్ రైఫిళ్లు, 12 బోర్ రైఫిళ్లు, బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్లు, లైవ్ కాట్రిడ్జ్‌లు, భారీ పరిమాణంలో పేలుడు పదార్థాలు, డిటోనేటర్లు, ట్రిగ్గర్ మెకానిజమ్‌లు, వైర్లు, కమ్యూనికేషన్ పరికరాలు, ఇతర సామగ్రి ఉన్నాయి. మావోయిస్టులు భారీ దాడికి పాల్పడేందుకు సన్నాహాలు చేస్తున్నారని, దీనికోసం అడవిలో ఆయుధాలు, పేలుడు పదార్థాలను దాచిపెట్టారని భద్రతా దళాలు అనుమానిస్తున్నాయి. డంప్‌ను సకాలంలో కనుగొనడంతో మావోయిస్టుల కుట్రను బలగాలు భగ్నం చేశాయి.

# మూసీ ప్రాజెక్టు..
## తొలిదశలో రూ.7,055 కోట్లతో పనులు



మిగతాది 2లో

# సంపాదకీయం

## కాలాన్ని జయించిన 'సోమనాథ్'

సోమనాథ్ ఆలయంపై మొదటి దాడి జరిగి వెయ్యేళ్లు పూర్తయిన నేపథ్యంలో, 'సోమనాథ్ స్వాభిమాన పర్వ్'ను పురస్కరించుకుని 2026 ప్రారంభంలో నేనక్కడికి వెళ్లాను. ఇప్పుడు మరోసారి సోమనాథ్‌ను దర్శించుకోబోతున్నాను. పునర్నిర్మించిన సోమనాథ్ ఆలయాన్ని అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రారంభించి 75 వసంతాలు నిండిన సందర్భంగా మే 11న ఆ పావన క్షేత్రానికి వెళ్తున్నాను. ఆరు నెలలలోపే సోమనాథ్ క్షేత్రానికి సంబంధించి రెండు మహత్తర ఘట్టాల్లో పాల్గొనడం, విధ్వంసం నుంచి సృజన దిశగా సోమనాథ్ మహోజ్వల ప్రస్థానంలో భాగస్వామినవడం నిజంగా నా అదృష్టం.

నాగరికతకు సంబంధించి సోమనాథ్ మనకు ఒక సందేశాన్ని అందిస్తోంది. ఆలయం ముందున్న విశాల సముద్రం అమరత్వాన్ని ఆవిష్కరిస్తోంది. తుఫానులెంత భీకరంగా ఉన్నా, అలలు కల్లోలం చేసినా.. ఆత్మగౌరవంతో, శక్తితో పునరుత్తేజాన్ని పొందగలమని సముద్రుని అలలు మనకు చెబుతున్నాయి. ప్రజా చేతనను ఎంతోకాలం అణచిపెట్టలేమని ప్రతి తరానికీ ఈ సాగరం చెబుతున్నట్లుగా అలలు తిరిగి తీరాన్ని చేరుతున్నాయి.

మన ప్రాచీన గ్రంథాలిలా చెబుతున్నాయి -- 'ప్రభాసం చ పరిక్రమ్య పృథివీక్రమసంభవమ్'. అంటే దివ్యమైన ప్రభాస క్షేత్రం (సోమనాథ్)లో ఒకసారి ప్రదక్షిణ చేస్తే, ఈ భూమండలం చుట్టూ ఒకసారి ప్రదక్షిణ చేసినట్టే! ప్రార్థనల కోసం ఇక్కడికొచ్చే భక్తులు.. శాశ్వతమై, దేదీప్యమై వెలుగొందుతున్న ఈ అద్భుతమైన నాగరికతా ప్రవాహాన్ని అనుభవంలోకి తెచ్చుకుంటారు. ఎన్నో రాజ్యాలు వచ్చాయి... అంతరించిపోయాయి. కాలం మారింది. విజయాలు, వినాశనాల మధ్య నుంచి చరిత్ర సాగిపోయింది. అయినా సోమనాథ్ మన చేతనలో అచంచలంగా నిలిచే ఉంది.

నిరంకుశత్వాన్ని ఎదిరించి దృఢంగా నిలిచిన మహనీయులనెందరినో స్మరించుకోవాల్సిన తరుణమిది. లకులిస, సోమశర్మ ఈ ప్రభాస క్షేత్రాన్ని గొప్ప తాత్విక కేంద్రంగా నిలిపారు. వల్లభి చక్రవర్తి మహారాజ నాలుగో ధారసేనుడు శతాబ్దాల కిందటే అక్కడ రెండో ఆలయాన్ని నిర్మించాడు. దండయాత్రలకు ఎదురొడ్డి మన నాగరికతా గౌరవాన్ని నిలబెట్టిన భీమదేవుడు, జయపాలుడు, ఆనందపాలుడు సదా స్మరణీయులు. భోజరాజు కూడా పునర్నిర్మాణానికి సాయం చేశాడని చెబుతారు. గుజరాత్ రాజకీయ, సాంస్కృతిక శక్తిని పునరుద్ధరించడంలో కర్ణదేవుడు, సిద్ధరాజ జయసింహుడు కీలక పాత్ర పోషించారు. భావ బృహస్పతి, కుమారపాల సోలంకి, పాశుపతాచార్యులు ఈ మందిరాన్ని పునర్నిర్మించి.. ఒక గొప్ప ఆరాధన, విద్యాకేంద్రంగా నిలిపారు. విశాలదేవ వాఘేలా, త్రిపురాంతకుడు ఇక్కడి ఆధ్యాత్మిక, మేధో పరంపరను రక్షించారు. ఆలయ విధ్వంసం తర్వాత తిరిగి పూజలు మొదలుపెట్టి మహీపాలదేవుడు, రా ఖంగార్ కీలకంగా నిలిచారు. ప్రస్తుతం 300వ జయంత్యుత్సవాలు జరుగుతున్న పుణ్యశ్లోక అహల్యాబాయి హోల్కర్ అత్యంత క్లిష్ట సమయాల్లోనూ నిరంతరం ఆరాధన కొనసాగేలా చూసి, సోమనాథుని పట్ల భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. యాత్రికుల హక్కులను కాపాడడంలో బరోడా గైక్వాడ్‌లు విశేష కృషి చేశారు. ఎంతో మంది వీరులను కన్న ఈ పుణ్యభూమిలో వీర హమీర్జీ గోహిల్, వీర వేగ్డాజీ భిల్ వంటి సాహసమూర్తుల త్యాగం, ధైర్యసాహసాలు.. సోమనాథుడికి సంబంధించి చెరగని జ్ఞాపకాలు.

దేశమంతటా స్వాతంత్ర్యకాంక్ష వెల్లువెత్తుతున్న 1940వ దశకంలో, సర్దార్ పటేల్ వంటి మహోన్నత నాయకుల సారథ్యంలో నవభారత గణతంత్రానికి పునాదులు పడుతున్న వేళ.. ఒక విషయం ఆయనను నిరంతరం కలచివేసింది. అదే సోమనాథ్ ఆలయ స్థితి. అది 1947 నవంబర్ 13. ఆ రోజు దీపావళి. శిథిలావస్థలో ఉన్న ఆ ఆలయ ప్రాంగణంలో నిలబడి, సముద్ర జలాలను చేతిలో తీసుకుని ఆయన ఇలా ప్రకటించారు-- 'సోమనాథ్ ఆలయాన్ని పునర్నిర్మించాలని ఈ (గుజరాతీ) నూతన సంవత్సర శుభవేళ మేం సంకల్పించాం. సౌరాష్ట్ర వాసులారా.. ఇందుకోసం మీరు శక్తివంచన లేకుండా కృషిచేయాలి. అందరూ భాగస్వాములు కావాల్సిన పవిత్ర యజ్ఞమిది'. సర్దార్ పటేల్ పిలుపుతో గుజరాత్ ప్రజలే కాదు, యావద్భారతమూ ఎంతో ఉత్సాహంగా స్పందించింది.

కానీ విధివశాత్తూ తానెంతగానో తపించిన ఆ కల సాకారమవడాన్ని సర్దార్ పటేల్ వీక్షించలేకపోయారు. పునర్నిర్మించిన సోమనాథ్ ఆలయ ద్వారాలు ఇంకా భక్తుల కోసం తెరుచుకోకముందే ఆయన ఈ లోకాన్ని వీడారు. అయినప్పటికీ, ఆ ప్రభాస పట్టణ పవిత్ర తీరంలో ఆయన స్ఫూర్తి సజీవంగా నిలిచే ఉంది. ఆయన ఆశయాన్ని కె.ఎం.మున్షీ ముందుకు తీసుకెళ్లగా.. నవానగర్ జామ్‌సాహెబ్ ఆయనకు వెన్నుదన్నుగా నిలిచారు. 1951లో ఆలయ నిర్మాణం పూర్తయ్యాక ప్రాణప్రతిష్ఠ మహోత్సవానికి భారత రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను ఆహ్వానించాలని నిర్ణయించారు. నాటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ఎంత వ్యతిరేకించినా, వాటన్నింటినీ అధిగమించి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఈ వేడుకకు విచ్చేయడంతో ఆ ఘట్టం మరింత ప్రత్యేకంగా, చరిత్రాత్మకంగా నిలిచింది.

ముఖ్యమంత్రిగా నేను బాధ్యతలు స్వీకరించిన 2001 అక్టోబర్ నెల నాకు గుర్తొస్తోంది. సోమనాథ్ ఆలయం తలుపులు తెరుచుకొని 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశం గుజరాత్ ప్రభుత్వానికి వచ్చింది. అదే రోజు అంటే, 2001 అక్టోబర్ 31 సర్దార్ పటేల్ 125వ జయంత్యుత్సవాలను నిర్వహించడం యాదృచ్ఛికం. అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి, హోం మంత్రి ఎల్‌కే అడ్వాణీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఆపదలో అండగా... సేవల్లో మిన్నగా రెడ్‌క్రాస్

మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి
విపత్తులు, రోడ్డు ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. సమాజంలో మానవత్వాన్ని నిలబెట్టే సంస్థగా రెడ్ క్రాస్ విశేష పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా రక్తదాన శిబిరాలు, వైద్య సేవలు, పేదలకు సహాయం వంటి కార్యక్రమాల ద్వారా ఎంతో మందికి అండగా నిలుస్తోందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డా. జి.సమరం మాట్లాడుతూ యువతలో రక్తదానంపై అవగాహన పెంచుతున్నట్లు తెలిపారు. ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని ఆరోగ్య శిబిరాలు, ప్రాథమిక చికిత్సకు సంబంధించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ల÷స్ చైర్మన్ డా. వెలగా జోషి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవలు కేవలం వైద్యరంగానికే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను పెంపొందించే దిశగా కొనసాగుతున్నాయని అన్నారు. కార్యదర్శి చిట్టిబాబు సంస్థ చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ కనకారావు మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, రెడ్ క్రాస్ వాలంటీర్లు, వైద్య సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు. రక్తదానం, మానవతా సేవల ప్రాముఖ్యతను తెలియజేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.

## బెంగాల్ రాజకీయాల్లో బిజెపి శకం

మొదటిపేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కొత్త శకం మొదలైంది. రాష్ట్రంలో తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి పగ్గాలు చేపట్టనున్నారు. శుక్రవారం కోల్‌కతాలోని బిశ్వ బంగ్లా కన్వెన్షన్ సెంటర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో జరిగిన బీజేపీ శాసనసభా పక్ష సమావేశంలో సువేందు అధికారిని శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం ఉదయం 11:00 గంటలకు కోల్‌కతాలోని చరిత్రాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ నేతలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. పాలనలో సమతుల్యత కోసం ఇద్దరు ఉపముఖ్యమంత్రులను నియమించాలని బీజేపీ హైకమాండ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ ఒక డిప్యూటీ సీఎం పదవిని మహిళా నేత బహుశా అగ్నిమిత్ర పాల్‌కు కేటాయించే అవకాశం ఉంది. ప్రాంతీయ సమీకరణలు దృష్టిలో పెట్టుకుని ఉత్తర బెంగాల్, గిరిజన ప్రాంతాలకు కేబినెట్‌లో పెద్దపీట వేయనున్నారని సమచారం.తమిళనాడులో విజయ్ లాగే సువేందు అధికారి కూడా ఈ ఎన్నికల్లో రెండు చోట్ల భవానీపూర్, నందిగ్రామ్ పోటీ చేసి రెండింటిలోనూ ఘనవిజయం సాధించారు. ముఖ్యంగా భవానీపూర్‌లో మమతా బెనర్జీపై 15,000 పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలిచి 'జెయింట్ కిల్లర్'గా నిలిచారు. 294 స్థానాలున్న బెంగాల్ అసెంబ్లీలో బీజేపీ 207 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీని సాధించింది. టీఎంసీ 80 స్థానాలకే పరిమితమైంది. ఉదయం జరగనున్న ఈ కార్యక్రమం ద్వారా బెంగాల్ గడ్డపై కమల దళం అధికారికంగా పాలనను ప్రారంభించనుంది. సువేందు 1970 డిసెంబరు 15న తూర్పు మేదినీపుర్‌లోని కర్కులీలో జన్మించారు. ఎంఏ చదివారు. ఆయనది రాజకీయ నేపథ్యమున్న కుటుంబం. తండ్రి సిసిర్ అధికారి ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేశారు. యూపీఏ హయాంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రిగానూ ఉన్నారు. సువేందు 1995లో తొలిసారి కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్‌గా గెలిచారు. 1998లో తండ్రితో కలిసి టీఎంసీలో చేరారు. సువేందు 2006-09 మధ్య రాజకీయాల్లో బాగా ఎదిగారు. 2006లో తొలిసారి కొంటాయీ (దక్షిణ) నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచారు. అదే ఏడాది కొంటాయీ మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్‌గానూ బాధ్యతలు చేపట్టి.. మూడేళ్లు ఆ పదవిలో కొనసాగారు. సువేందు రాజకీయ జీవితంలో 2007 నాటి నందిగ్రామ్ ఉద్యమానిది ప్రత్యేక పాత్ర. నందిగ్రామ్‌లో 10 వేల ఎకరాలు సమీకరించి సెజ్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్రంలోని అప్పటి వామపక్ష ప్రభుత్వం భావించింది. దానికి వ్యతిరేకంగా తృణమూల్ పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టింది. వాటిని సువేందు ముందుండి నడిపించారు. నందిగ్రామ్ ఉద్యమం విజయవంతం కావడంతో.. జంగల్ మహల్ (పశ్చిమ మేదినీపుర్, పురూలియా, బాంకురా జిల్లాలు) ప్రాంతానికి తృణమూల్ ఇంఛార్జిగా సువేందును మమత నియమించారు. మమతకు అత్యంత సన్నిహిత నేతల్లో ఒకరిగా ఎదిగారు. సువేందు 2009లో తమ్లుక్ స్థానం లోక్‌సభ ఎంపీగా గెలిచి జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2016లో నందిగ్రామ్ ఎమ్మెల్యేగా విజయం సాధించి.. మమత సర్కారులో మంత్రి పదవి చేపట్టారు. తృణమూల్

## క్రెడిట్ చోరీకి వైకాపా బాగా అలవాటు పడిపోయింది:

మొదటిపేజీ తరువాయి

డేటా సెంటర్లు మొదటి అడుగు మాత్రమే.. ఇంకా రాబోతున్నాయి. భోగాపురం ఎయిర్‌పోర్టు వస్తే రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. భోగాపురంలో రెండు వైపులా రాకపోకలు చేయొచ్చు. రైల్వే జోన్ వల్ల విశాఖ నుంచి మరికొన్ని కొత్త రైళ్లు అడగొచ్చు. విశాఖ నుంచి బెంగళూరుకు రోజూ సర్వీసులు నడిపే ఆలోచన చేస్తున్నాం. విశాఖ నుంచి తిరుపతికి వందే భారత్ అడుగుతాం" అని ఎంపీ తెలిపారు.

## మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి మా బాధ్యత

మొదటిపేజీ తరువాయి

అమెరికా కంటే జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. ఈ అవకాశాలను మన యువత అందుకోవాలనే ఉద్దేశంతోనే ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేసి నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో వేలాది మంది మైనారిటీ సోదరులు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారని, వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఒక ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకుందని సీఎం చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న పాత ఆటోలన్నింటికీ ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేసి, వాటిని ఎలక్ట్రిక్ ఆటోలుగా మారుస్తామని హామీ ఇచ్చారు. దీనివల్ల ఇంధన ఖర్చులు తగ్గి, ఆటో డ్రైవర్ల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని ఆయన వివరించారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ' మాకు హిందూ, ముస్లిం అనే భేదాలు లేవు. అందరూ భాయీ-భాయీగా ఉండాలన్నదే మా ఆకాంక్ష. అయితే, 'సర్ ' పేరుతో కొందరు తెలంగాణలో ఓట్లు తొలగించేందుకు కుట్రలు చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో జరిగినట్లు మన దగ్గర జరగనివ్వకూడదు. ఈ కుట్రలను ప్రజలందరూ కలిసికట్టుగా ఎదుర్కోవాలి. సంక్షేమం, అభివృద్ధిలో మైనారిటీల వాటాను పక్కాగా అమలు చేస్తూ.. తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతా' అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమం, అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యా, ఉపాధి రంగాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలని అధికారులను ఆదేశించారు. గంగా-జమునా తెహజీబ్ ప్రతిబింబించేలా రాష్ట్ర సంస్కృతిని చాటిచెప్పాలని సీఎం స్పష్టం చేశారు. మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఈ కాలేజీల్లో స్కిల్ డెవలప్‌మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మైనారిటీ పాఠశాలల్లో సైతం ఏఐ ఆధారిత బోధనను ప్రవేశపెట్టాలని, తద్వారా విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. గ్రూప్స్ పరీక్షల్లో విజయం సాధించిన మైనారిటీ అభ్యర్థులకు మైనారిటీ సంక్షేమ శాఖలోనే కీలక బాధ్యతలు అప్పగించాలని సీఎం సూచించారు. అలాగే, చదువులో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలని నిర్ణయించారు. కార్యక్రమంలో మంత్రి అజారుద్దీన్, షబ్బీర్ అలీ,ఎంపిలు అసదుద్దీన్ ఓవైసీ, అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మూసీ ప్రాజెక్టు..

### తొలిదశలో రూ.7,055 కోట్లతో పనులు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: మూసీ ప్రాజెక్టుపై చర్చించేందుకు మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. డీపీఆర్ వివరాలను మంత్రులకు అధికారులు అందజేశారు. తొలిదశలో చేపట్టే పనులకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు (ఏడీబీ)తో చర్చలు ముగిశాయని ఉపసంఘానికి తెలిపారు. తొలిదశలో రూ. 7,055 కోట్లతో మూసీ ప్రాజెక్టు పనులు జరగనున్నాయి. నిర్మాణాలపై ప్రభావం లేని 5.కి.మీ మేర పనులు ప్రారంభించాలని మంత్రివర్గ ఉపసంఘం అధికారులను ఆదేశించింది. నిర్మాణాలపై తక్కువ ప్రభావం పడేలా అలైన్‌మెంట్ మార్చాలని మంత్రులు సూచించారు. మూసీ ప్రాజెక్టు పనులను ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభించి 2027 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. ఎవరికీ ఇబ్బంది లేకుండా చేపట్టాలన్నారు. వర్షాకాలంలో పనులకు ఆటంకం లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మూసీపై రబ్బర్ డ్యామ్ నమూనాలను ఈ సందర్భంగా ఉపసంఘం పరిశీలించింది.

## బెంగాల్‌లో తొలి భాజపా సీఎంగా సువేందు అధికారి

మొదటిపేజీ తరువాయి

అదే ఏడాది కొంటాయీ మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్‌గానూ బాధ్యతలు చేపట్టి.. మూడేళ్లు ఆ పదవిలో కొనసాగారు.

**నందిగ్రామ్ ఉద్యమంతో..**

సువేందు రాజకీయ జీవితంలో 2007 నాటి నందిగ్రామ్ ఉద్యమానిది ప్రత్యేక పాత్ర. నందిగ్రామ్‌లో 10 వేల ఎకరాలు సమీకరించి సెజ్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్రంలోని అప్పటి వామపక్ష ప్రభుత్వం భావించింది. దానికి వ్యతిరేకంగా తృణమూల్ పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టింది. వాటిని సువేందు ముందుండి నడిపించారు. నందిగ్రామ్ ఉద్యమం విజయవంతం కావడంతో.. జంగల్ మహల్ (పశ్చిమ మేదినీపుర్, పురూలియా, బాంకురా జిల్లాలు) ప్రాంతానికి తృణమూల్ ఇంఛార్జిగా సువేందును మమత నియమించారు. మమతకు అత్యంత సన్నిహిత నేతల్లో ఒకరిగా ఎదిగారు. సువేందు 2009లో తమ్లుక్ స్థానం లోక్‌సభ ఎంపీగా గెలిచి జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2016లో నందిగ్రామ్ ఎమ్మెల్యేగా విజయం సాధించి.. మమత సర్కారులో మంత్రి పదవి చేపట్టారు.

**తృణమూల్ గూటిని వీడి..**

తృణమూల్ వ్యవస్థాపక సభ్యుడైన ముకుల్ రాయ్ 2017లో పార్టీని వీడారు. అప్పటి నుంచి తృణమూల్‌లో సువేందు ప్రభావం మరింత పెరిగింది. పార్టీలో మమత తర్వాత నంబర్-2 ఈయనేనని అంతా అనుకున్నారు. అయితే క్రమంగా పరిస్థితులు మారిపోయాయి. మమత తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీకి పార్టీలో అధిక ప్రాధాన్యమివ్వడం, ఆయనకే పార్టీ పగ్గాలు అప్పగించేలా కనిపించడం సువేందుకు రుచించలేదు. అప్పటికే శారదా కుంభకోణంలో ఆరోపణలు రావడంతో కొంత ఉక్కిరిబిక్కిరయ్యారు. దీంతో 2020 చివర్లో అనూహ్యంగా తృణమూల్‌ను వీడి భాజపాలో చేరారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తరఫున నందిగ్రామ్ నుంచి బరిలోకి దిగిన సువేందు.. మమతను ఓడించారు. అనంతరం రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో భవానీపుర్‌లో మమతను మరోసారి ఓడించి, ఇప్పుడు ఏకంగా బెంగాల్ సీఎంగా బాధ్యతలు చేపట్టడానికి సిద్ధమయ్యారు.

## దక్కిన మెజార్టీ.. విజయ్ 'సర్కార్' లైన్ క్లియర్..!

మొదటిపేజీ తరువాయి

దీంతో మెజార్టీ మార్క్‌ను అందుకున్న విజయ్ శుక్రవారం మరోసారి గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలిసేందుకు సిద్ధమయ్యారు. సాయంత్రం లోక్‌భవన్‌కు వెళ్లి ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతివ్వాలని కోరనున్నట్లు టీవీకే వర్గాలు వెల్లడించాయి.విజయ్ నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతివ్వాలని సీపీఐ, సీపీఎం, వీసీకే పార్టీలు నిర్ణయించుకున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ విజయ్‌కు మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. లెఫ్ట్, కాంగ్రెస్, వీసీకే మద్దతుతో టీవీకే బలం 118కి చేరనుంది. ఈ ఎన్నికల్లో టీవీకే పార్టీ 108 సీట్లు సాధించింది. అయితే, అందులో విజయ్ రెండు చోట్లా గెలవడంతో సంఖ్యాబలం 107గా మారింది. మద్దతిచ్చిన పార్టీలకు మంత్రిపదవులు ఇవ్వాలని విజయ్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. కాంగ్రెస్‌కు రెండు, సీపీఐ, సీపీఎం, వీసీకేకు ఒక్కో మంత్రిపదవి చొప్పున కేటాయించనున్నట్లు తెలుస్తోంది. గవర్నర్‌ను కలిసిన అనంతరం మిత్రపక్షాలతో విజయ్ భేటీ కానున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

పార్టీల వారీగా సంఖ్యాబలం ఇలా..

టీవీకే : 107
కాంగ్రెస్ : 5
సీపీఐ : 2
సీపీఎం : 2
వీసీకే : 2

## హంటావైరస్..

### భారత్‌కు తక్షణ ముప్పు లేదు - NIV

మొదటిపేజీ తరువాయి

క్రూజ్ నౌక ఎంవీ హిండియస్‌లో హంటా వైరస్ వ్యాప్తి కలవరపాటుకు గురిచేస్తోంది. ముఖ్యంగా నౌకా సిబ్బందిలో ఇద్దరు భారతీయులు ఉండటం మరింత ఆందోళనకు కారణమవుతోంది. ఈ పరిణామాలపై నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ డైరెక్టర్ నవీన్ కుమార్ స్పందించారు. ఈ వైరస్ కేసులు అక్కడక్కడ కనిపిస్తున్నాయని, వైరస్‌తో భారత్‌కు తక్షణ ముప్పు ఏమీ లేదన్నారు. ప్రస్తుతానికి సామూహిక వ్యాప్తికి సంబంధించి ఎటువంటి ఆధారాలు లేవన్నారు.

"ఈ వైరస్ మానవుల నుంచి మానవులకు సంక్రమించడం చాలా అరుదు. ఆసియా, ఐరోపా దేశాల్లో వెలుగు చూసే ఈ వైరస్ మానవుల మధ్య సోకదు. ఆండెస్ వైరస్ వంటి కొన్ని దక్షిణ అమెరికా జాతుల్లో మాత్రమే ఇలా వ్యాప్తిచెందినట్లు రికార్డులున్నాయి" అని ఎన్ఐవీ డైరెక్టర్ వెల్లడించారు.

**ఆ ప్రాంతాలకు వెళ్లొద్దు..**

ఇది కొవిడ్, ఇన్‌ఫ్లుయెంజా వైరస్ కాదని నవీన్ కుమార్ స్పష్టం చేశారు. తొలుత ఫ్లూ మాదిరి లక్షణాలు కనిపిస్తాయని, వైరస్ సోకిన ఒకటి నుంచి ఐదు వారాల్లో లక్షణాలు బయటపడతాయన్నారు. దేశంలో ఇటువంటి అనుమానిత వైరస్ కేసులను గుర్తించడానికి అవసరమైన ల్యాబ్‌లు ఉన్నాయన్నారు. నౌకలు, గిడ్డంగులు, స్టోరేజీ కేంద్రాలు, గాలి ప్రసరణ సరిగాలేని ప్రదేశాల్లో పనిచేసే వ్యక్తులు పరిశుభ్రత పాటించాలని, ఎలుకలు ఉన్న ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్త పడాలని ఎన్ఐవీ డైరెక్టర్ సూచించారు.

**మరిన్ని కేసులు..**

ఇది తీవ్ర పరిణామమే అయినప్పటికీ.. దీని వల్ల ప్రజారోగ్య ముప్పు తక్కువగానే ఉన్నట్లు అంచనా వేస్తున్నామని ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనోమ్ ఘెబ్రెయేసస్ పేర్కొన్నారు. అయితే, వైరస్ పొదిగే కాలాన్ని దృష్టిలో ఉంచుకొని.. మరిన్ని కేసులు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. డబ్ల్యూహెచ్‌వో ప్రతినిధి మరియా వాన్ మాట్లాడుతూ.. ఈ వైరస్ భిన్నంగా వ్యాప్తి చెందుతోందని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు.

## లంచం తీసుకొని పట్టుబడ్డ తపాలా ఇన్‌స్పెక్టర్.. సినీ ఫక్కీలో అరెస్టు

మొదటిపేజీ తరువాయి

ఇటీవల మూడేళ్లకు సంబంధించిన నిధులు మంజూరయ్యాయి. అవి ఇవ్వాలని ఆ శాఖ ఇన్‌స్పెక్టర్‌ను కోరగా.. రూ.లక్షకు రూ. 30 వేలు డిమాండ్ చేశాడు. ఈ మేరకు కొంతమంది ఇచ్చుకున్నారు. పాన్‌గల్ మండలం చింతకుంటకు చెందిన పోస్ట్‌మ్యాన్ నరేష్ సీబీఐని ఆశ్రయించారు.పథకం ప్రకారం బాధితుడు గురువారం సాయంత్రం వనపర్తి తపాలా శాఖ కార్యాలయానికి చేరుకుని ఇన్‌స్పెక్టర్‌కు డబ్బులిచ్చారు. అనంతరం సీసీ కెమెరాలు పరిశీలించిన ఇన్‌స్పెక్టర్.. అనుమానం రావడంతో ట్రెజరీ జితేంద్రకుమార్‌కు డబ్బులిచ్చి ఆటోలో పారిపోయాడు. అప్పటికే కార్యాలయానికి వచ్చిన సీబీఐ ఇన్‌స్పెక్టర్లు సంతోష్‌కుమార్, ప్రకాశ్, పింకిచేతన్, సిబ్బందికి ఇన్‌స్పెక్టర్ కనబడకపోవడంతో ఫోన్‌ను ట్రేస్ చేసి, మదనాపురం రైల్వేస్టేషన్ వద్ద రాత్రి 10 గంటలకు అదుపులోకి తీసుకున్నారు. వనపర్తి తపాలా శాఖ కార్యాలయానికి తీసుకొచ్చి విచారించారు. శుక్రవారం ఉదయం జైలుకు తరలించారు. ఈ కేసులో మరో అధికారి హస్తం ఉందని, గురువారం అతడు సెలవులో ఉన్నాడని, ఆయనను కూడా విచారిస్తామని అధికారులు చెప్పారు.

# రాష్ట్రంలో మొట్టమొదటి సోలార్ ప్రాజెక్ట్.. సమర్ధ నిర్వహణతో జిల్లా ఆదర్శంగా నిలవాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.

**●మహిళలు ప్రభుత్వ అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలి..**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి, కందుకూరి నరేష్, ఎర్రుపాలెం మే, 08**



పాల ఉత్పత్తిని పెంచి, ఇందిరా మహిళా డైరీ లాభదాయకంగా నడిపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు

ఎర్రుపాలెం మండలం రాజుపాలెం లో నిర్మిస్తున్న సోలార్ పవర్ ప్లాంట్ పనుల పురోగతిని తనిఖీ చేసి, ఇందిరా మహిళా డెయిరీని జిల్లా కలెక్టర్ పరిశీలించారు లాభంతో కూడిన వ్యాపారం సృష్టించుకొని మరొకరికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని, ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శుక్రవారం ఎర్రుపాలెం మండలం, రాజుపాలెం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద నిర్మాణంలో ఉన్న ఒక మెగావాట్ సామర్థ్యపు సోలార్ పవర్ ప్లాంట్ పనుల పురోగతిని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. సౌర విద్యుత్ ప్లాంట్‌లో జరుగుతున్న నిర్మాణ పనులు, సాంకేతిక అంశాలు, విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, ప్రస్తుత పనుల పురోగతిని కలియతిరుగుతూ పరిశీలించారు. ఇంజనీర్స్, ప్లాంట్ నిర్మాణం, భవిష్యత్ విద్యుత్ సరఫరా అంశాలను జిల్లా కలెక్టర్ కు అధికారుల వివరించారు. ఖమ్మం జిల్లా మహిళ సమైక్య సభ్యురాలకు ప్లాంట్ నిర్వాహణ, ఆదాయం, వ్యయం, ఋణం తీర్చడం, పొదుపు, ఇతర మహిళాలకు ఉపాది అదాయం కల్పించడం పై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా పునరుత్పాదక శక్తిని ప్రోత్సహించడంతో పాటు మహిళా సాధికారతకు బలమివ్వడం పథకం యొక్క ముఖ్య లక్ష్యమని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చే త్వరలో ప్రారంభించుకొనే పవర్ ప్లాంట్‌కు అవసరమైన అన్ని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పనుల నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని సూచించారు. ప్లాంట్ నిర్వహణ ఎలా చేయాలనే దానిపై పూర్తి అవగాహన మహిళ సంఘాలకు కల్పించాలని సూచించారు. ప్రాజెక్ట్ పై ఉన్న భయాన్ని పోగొట్టి, నమ్మకం కలిగేట్టు శిక్షణ ఇవ్వాలన్నారు. మండల సమాఖ్యకు రోజువారీ నిర్వహణపై షెడ్యూల్ ఇవ్వాలన్నారు. రిజిస్టర్ల నిర్వహణ, రీడింగ్స్ నమోదు, ప్రతిరోజు చేపట్టాల్సిన పనులపై పూర్తి అవగాహన రావాలన్నారు. సమైక్యలకు ఆదాయ మార్గం ప్రత్యేక దృష్టి పెట్టి సోలార్ ప్యానెల్స్ శుభ్రంగా ఉంచాలని, అన్ని నిర్వహణ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రాజెక్ట్ ఖర్చులో బ్యాంక్ ఋణ సౌకర్యం కల్పిస్తూ ఇందులో సబ్సిడీ కూడా ప్రభుత్వం ఇస్తుందని కలెక్టర్ అన్నారు. నాలుగు సంవత్సరాల వరకు లోన్ నిర్వహణ ఉంటుందని, ఋణం తీరిన తర్వాత నుండి మహిళా సమైక్య సభ్యులకు ఆదాయం వస్తుందని తెలిపారు. చైతన్య మండలి మహిళా సమాఖ్యలు పదిమందికి ఉపాధి, ఆదాయం కల్పిస్తూ, నిర్వహణను పకడ్బందీగా చేపట్టి, రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆనతరం ఎర్రుపాలెం మండల కేంద్రంలోని ఇందిరా మహిళా డెయిరి ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సందర్శించారు. పాల సేకరించే విధానం, నాణ్యత ప్రమాణాల ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందిరా మహిళా డెయిరీ ద్వారా మహిళలకే పాడి పశువులు అందించి, పాల సేకరణ నుంచి ప్యాకింగ్, బై ప్రోడక్ట్ (వెన్న, మజ్జిగ, పెరుగు, నెయ్యి, స్వీట్స్) ఉత్పత్తి, మార్కెటింగ్ చేసి లాభాలు పొంది మహిళలు పంచుకోనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా శక్తి యూనిట్ ల గ్రౌండింగ్ తో పాటు అవి విజయవంతంగా నడిచేందుకు అవసరమైన సహాయ, సహకారాలు, చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని, దీని కోసం మహిళలకు వ్యాపార దృక్పథం, అధికంగా లాభాలు ఎక్కడి నుంచి రాబట్టాలనే ఆలోచన సరళి రావాలని, తక్కువ రిస్క్ తో వ్యాపారాలు ఎలా చేయాలి వంటి అంశాలు మహిళలకు నేర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో కొండపల్లి శ్రీరామ్, రెడ్కో డిస్ట్రిక్ట్ మేనేజర్ పి. అజయ్ కుమార్, డిఆర్డీవో ఎపిడి జయశ్రీ, ఏడిఏ విజయచందర్, ఎర్రుపాలెం తహసీల్దారు ఉషాశారద, ఏఎంసి చైర్మన్ బండారు నర్సింహారావు, సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, చైతన్య మహిళా సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డాజిల్ అథ్లీజర్ షోరూమ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న తుంగతుర్తి రవి

**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:**



మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ 10వ డివిజన్ పీర్జాదిగూడ పరిధిలోని బాలాజీ నగర్‌లో ప్రముఖ క్రీడా దుస్తుల బ్రాండ్ 'డాజిల్ అథ్లీజర్' నూతన షోరూమ్‌ను శుక్రవారం రోజున ఘనంగా ప్రారంభించారు.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ప్రాంతాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన క్రీడా దుస్తులు అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాపార సంస్థల ఏర్పాటు వల్ల స్థానికులకు ఉపాధి అవకాశాలతో పాటు నాణ్యమైన వస్తువులు చేరువవుతాయని ఆయన ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బద్దం సాగర్ రెడ్డి,శంకర్ రావు,సాయి రెడ్డి,సోము,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన మండల కాంగ్రెస్ నాయకులు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి కందుకూరి నరేష్,మధిర మే 08**



మధిర మండలం తొండల గోపవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు వేల్పుల వెంకట సుబ్బారావు(లేటు) ధనలక్ష్మి ల కుమారుడు చిరంజీవి గోపిరాజు రమ్యకృష్ణ ల వివాహ వేడుక హైదరాబాద్ నందు శుభకర ఫంక్షన్ హాల్ లో జరగగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మదిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ తొండల గోపవరం సర్పంచ్ షేక్ ఖన్నం సాహెబ్ గ్రామ శాఖ అధ్యక్షులు నరెడ్ల వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల సత్యనారాయణ వేల్పుల సాంబయ్య వేల్పుల సుబ్బారావు మామిళ్ళ నరేష్ తదితరులు పాల్గొని ఆశీర్వదించినారు

# మెగా జాబ్ మేళాకు భారీ సంఖ్యలో యువత హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**●గ్రామీణ,పట్టణ ప్రాంతాల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం**

**●-ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**





యాదాద్రి భువనగిరి జిల్లా యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు కుంభం ఫౌండేషన్ ఛైర్పర్సన్ కుంభం కీర్తిరెడ్డి ఆధ్వర్యంలో భారీ స్థాయిలో మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ జాబ్ మేళా మే 8, 9, 10 తేదీలలో భువనగిరి పట్టణంలోని న్యూ డైమెన్షన్ పాఠశాల ప్రాంగణంలో జరుగనుంది. దేశవ్యాప్తంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ప్రముఖ 1ఎం1బి సంస్థ సహకారంతో నిర్వహిస్తున్న ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 25 ప్రముఖ కంపెనీలు పాల్గొని దాదాపు 3500 ఉద్యోగ అవకాశాలను అందించనున్నాయి. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కుప్పం,కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ ప్రాంతాల్లో విజయవంతంగా ఉద్యోగ అవకాశాలు కల్పించిన 1ఎం1బి సంస్థ,ఇప్పుడు తెలంగాణ యువత కోసం రాష్ట్రంలో మొట్టమొదటిసారి యాదాద్రి భువనగిరిని వేదికగా ఎంచుకోవడం విశేషంగా నిలిచింది. ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్, ఐటీఐ, డిప్లొమా మరియు ఇతర అర్హతలు కలిగిన యువతకు ఈ జాబ్ మేళా ద్వారా వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ప్రైవేట్ రంగంలోని ప్రముఖ కంపెనీలు ప్రత్యక్షంగా ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయి. జాబ్ మేళా మొదటి రెండు రోజులు అయిన మే 8,9 తేదీలలో అభ్యర్థుల స్క్రీనింగ్,సర్టిఫికెట్ల పరిశీలన మరియు టోకెన్ కేటాయింపు ప్రక్రియ నిర్వహించబడుతుంది. అనంతరం మే 10వ తేదీన ప్రధాన ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నారు. అలాగే ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతకు ప్రత్యేకంగా గైడెన్స్,కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు ఇంటర్వ్యూ ప్రిపరేషన్‌పై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువత ఉద్యోగ అవకాశాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితుల్లో,ప్రముఖ కంపెనీలే జిల్లా కేంద్రానికి వచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించడం శుభపరిణామమని అన్నారు. యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నిర్వహిస్తున్న ఈ మెగా జాబ్ మేళా వేలాది మందికి ఉపాధి మార్గాన్ని చూపుతుందని తెలిపారు. గత కొద్దిరోజులుగా ఈ కార్యక్రమం విజయవంతం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వాలంటీర్లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అలాగే మే 10వ తేదీన నిర్వహించనున్న ప్రధాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి యువత,ప్రజలు మరియు నిర్వాహకులు అందరూ సమన్వయంతో ముందుకు రావాలని కోరారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. యువత తమ భవిష్యత్తును నిర్మించుకునే ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మెగా జాబ్ మేళాకు భారీ సంఖ్యలో యువత హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కుంభం ఫౌండేషన్ నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ, మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ మహానాడు కమిటీ లో డా.వాసిరెడ్డి రామనాథం గారికి చోటు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి కందుకూరి నరేష్,మధిర మే 08**





ఈ నెలలో నెల్లూరు లో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడు ఏర్పాటుల్లో భాగంగా పలు విభాగాలకు కమిటీలను పార్టీ అదిష్టానం నియమించింది అందులో భాగంగా మహానాడు జరిగే మూడు రోజులు అక్కడ ఏర్పాటు చేసే మెడికల్ క్యాంపు మరియు రక్తదాన శిబిరం నిర్వహణ కమిటీ లో సభ్యుడిగా ఖమ్మం జిల్లా టీడీపీ అడహాక్ కన్వీనర్ డా వాసిరెడ్డి రామనాథం గారికి చోటు కల్పించారు.

# ఎర్రుపాలెం మండలం కండ్రిక గ్రామంలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న వేజండ్ల సాయి

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎర్రుపాలెం కందుకూరి నరేష్,మే 08**





మండల పరిధిలోని కండ్రిగ గ్రామంలో ఈరోజు నవశకం మరియు ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయి గారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ యొక్క వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి యూత్ కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేజండ్ల సాయి గారు మరియు గ్రామ సర్పంచితో కలిసి, ఈ యొక్క వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ యొక్క వైద్య శిబిరంలో, గ్రామ సర్పంచ్ భూక్య రాము, ఉపసర్పంచ్, వేజశీడ్ల శ్రీనివాసరావు గారు, గ్రామ సెక్రెటరీ సైదారెడ్డి గారు, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**





బీబీనగర్ మండల పరిధిలోని మహదేవపురం గ్రామ సర్పంచ్ దండెం అనిత – ప్రభాకర్ దంపతుల కుమార్తె శాలిని – సత్య సాయి ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ వేడుకలో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,బీబీనగర్ మండల మాజీ ఎంపిపి,మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొట్టోల పోటాల శ్యామ్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తి రెడ్డి,మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి,రాయారావు పెట్ సర్పంచ్ బొర్ర రమేశ్,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఆలేటి కొండల్ రెడ్డి, పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్,పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షులు,ఎండీ.మోయిన్,పింగల్ అన్న సేవాదళ్ సభ్యులు తుమ్మల నరసింహ రెడ్డి,నెల్లుట్ల సుధాకర్,కాసుల అజయ్ కుమార్ తదితరులు పాల్గోన్నారు.

# స్వదేశీయాన శుభాకాంక్షలు.... పగిడిపల్లి వినోద్ తెలంగాణ రక్షణ సేన మధిర నియోజకవర్గ భాద్యులు మరియు కూరపాటి సురేష్ మండల భాద్యులు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి కందుకూరి నరేష్ మధిర, మే 08.**



ఇటీవల కాలంలో విదేశీయాన అమెరికా పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ మాకు అత్యంత ఆప్తులు జాతి పెద్దలు దోమందుల సామేలు గారిని వారి స్వగృహం నారాయణపురంలో గౌరవప్రదంగా కలిసి శాలువ కప్పి ఘనంగా స్వాగత శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రక్షణ సేన( ౨=ా ) పార్టీ మధిర నియోజకవర్గ బాధ్యులు పగిడిపల్లి వినోద్ మరియు మండల భాద్యులు కూరపాటి సురేష్ కొర్లపాటి శ్రీను, కోర్లపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీబీనగర్ బిఆర్ఎస్ మండల నాయకులు

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**



బీబీనగర్ మండల పరిధిలోని మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ దండెం అనిత – ప్రభాకర్ ల కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బీబీనగర్ మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్,మాజీ రైతు బంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి,ఆర్యవైశ్య యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,బీబీనగర్ మండల్ పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,మండల పార్టీ మాజీ అధ్యక్షులు పిట్టల అశోక్,జిల్లా నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,మాజీ మండల సర్పంచ్ల పురం అధ్యక్షులు మంచాల రవికుమార్,బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నాగేష్,నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాస్, కాటమయ్య గౌడ్,దేవరకొండ శ్రీనివాస్, లోకదాస్ ఉప్పలయ్య,పొట్ట సున్నం ఎల్లస్వామి,టంటం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ అంకిత్

**•సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్**

జనసముద్రం న్యూస్ ప్రతినిధి:ఉబ్బనపల్లి ప్రసాద్ మే:08





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న వైద్య సేవలు రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలు కొనుగోలు ప్రక్రియపై సమగ్రంగా ఆరా తీశారు మొదటగా సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను సమగ్రంగా పరిశీలించారు ఔట్ పేషెంట్ విభాగం ఇన్ పేషెంట్ విభాగం మందుల గది సిబ్బంది హాజరు నమోదు పత్రాలు ఔట్ పేషెంట్ రిజిస్టర్‌ను పరిశీలించి రోజువారీగా నమోదవుతున్న కేసుల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు రక్తపరీక్షలు ఇతర నిర్ధారణ పరీక్షల నిర్వహణ ల్యాబ్ సేవల పరిస్థితి పరీక్షల ఫలితాలను రోగులకు సమయానికి అందిస్తున్న విధానంపై ఆరా తీశారు మందుల నిల్వ గదిని పరిశీలించి అందుబాటులో ఉన్న మందుల స్టాక్ అవసరమైన మందుల లభ్యత రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు

ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వార్డులు మరుగుదొడ్లు తాగునీటి సదుపాయాలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు రోగులకు పరిశుభ్రమైన వాతావరణంలో మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు అనంతరం సుజాతనగర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిల్వలు రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలు రవాణా ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యం మొక్కజొన్న నిల్వల వివరాలను పరిశీలించి కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించి నాణ్యత ప్రమాణాలపై ఆరా తీశారు రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండే పరిస్థితి రాకుండా చూడాలని సూచించారు కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు మొక్కజొన్న తరలింపునకు తగినన్ని లారీలు అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు లోడింగ్ రవాణా సమస్యల కారణంగా మొక్కజొన్న కేంద్రంలోనే నిల్వ ఉండిపోతుందని వివరించారు దీనిపై స్పందించిన కలెక్టర్ వెంటనే తగినన్ని లారీలు ఏర్పాటు చేసి రవాణా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

పి ఆర్ 126 రకం ధాన్యంలో పిన్ పాయింట్ డ్యామేజ్ ఉన్నదనే కారణంతో రైస్ మిల్లర్లు ధాన్యాన్ని స్వీకరించడం లేదని రైతులు వివరించగా దీనిపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు రైతుల ధాన్యం ఎక్కడా నిల్వ ఉండకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎంతో శ్రమించి పండించిన ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు కొనుగోలు కేంద్రాల్లో అవసరమైనన్ని గన్నీ బ్యాగులు టార్పాలిన్లు తాగునీరు తేమ కొలిచే పరికరాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు

కొనుగోలు కేంద్రాల్లో అధికారులు నిరంతరం అందుబాటులో ఉండి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు ధాన్యం రవాణా నిల్వ లోడింగ్ తదితర అంశాలలో సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ పరిశీలనలో తహసీల్దార్ కృష్ణ ప్రసాద్ ఎంపీడీవో భారతి వైద్య అధికారులు డాక్టర్ రమేష్ కొనుగోలు కేంద్రం అధికారులు సంబంధిత శాఖల అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# స్వీయ గణనతో జన గణన

**• మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 8, 2026:





జనగణన 2027లో భాగంగా స్వీయ గణనతో కార్యక్రమం సులభతరం అవుతుందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐ. బి. చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వరకు చేపట్టిన మారథాన్ వాక్ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, మంచిర్యాల ఎ. సి. పి. ప్రకాష్, జిల్లా షెడ్యూల్డ్ కలముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా యువజన క్రీడాసేవల అధికారి హనుమంత రెడ్డి, జిల్లా ఉపగణాంక అధికారి రాజేందర్ ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ స్వీయ గణనపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు మారథాన్ వాక్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరికీ తెలిసేలా ప్ల కార్డులు ప్రదర్శించడంతో పాటు ప్రజలను స్వీయ గణనలో భాగస్వాములు కావాలని కోరుతూ నినాదాలు చేయడం జరిగిందని తెలిపారు. మన వివరాలు మనమే నమోదు చేద్దామని, స్వీయ గణనతో జనగణన సులభతరం అవుతుందని, జన గణన విజయవంతం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ఖచ్చితమైన జనాభా గణాంకాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాల రూపకల్పనకు ఎంతో కీలకమని తెలిపారు. ప్రజలు స్వీయ గణన సదుపాయాన్ని వినియోగించుకుని ఈ నెల 10వ తేదీలోగా తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వీయ గణన పూర్తి చేసి దేశ అభివృద్ధిలో భాగస్వామ్యంలో కావాలని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం ద్వారా స్వీయ గణనపై పాటలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, యువత, ప్రజలు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 8, 2026:



వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని గుడిపేట, సబ్బపల్లి, గొల్లపల్లి, పెద్దంపేట, దొనబండ గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను హాజీపూర్ మండల తహసిల్దార్ పుష్పలతతో కలిసి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో హాజీపూర్ మండలంలో 20 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరగా పూర్తి చేయాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు పూర్తి చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి తీసుకున్న ధాన్యాన్ని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గోదాములలో నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని తెలిపారు. లారీలు, అందుబాటులో ఉన్న ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, జిల్లాలో ఇప్పటి వరకు 12 రైస్ మిల్లులు పని చేస్తున్నాయని, 6 గోదాములు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సుముఖ గోదాం సామర్థ్యం 35 వేల మెట్రిక్ టన్నులు ఉండగా దాదాపు 50 హమాలీల ద్వారా ధాన్యం దిగుమతి, నిల్వ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గోదాముల సామర్థ్యం, హమాలీల సంఖ్యను పూర్తిగా వినియోగిస్తూ నిల్వలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. రోజుకు 15 లారీలు రావాల్సి ఉండగా ప్రస్తుతం 12 లారీల ధాన్యం దిగుమతి అవుతుందని, ఇప్పటి వరకు 20వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, మాసాంతం వరకు 80 శాతం కొనుగోలు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు నిబంధనల ప్రకారం తప్ప, తాలు, మట్టి గడ్డలు, తేమ లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద ధ్రువీకరించుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో మిల్లింగ్ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రవాణా వాహనాలను మిల్లులకు తగిన విధంగా కేటాయించి, వరి ధాన్యం రవాణా, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. అనంతరం జైపూర్ మండల కేంద్రంలోని సుముఖ ఆగ్రో ఇండస్ట్రీస్ గోదామును సందర్శించి ధాన్యం నిల్వ చేసే ప్రదేశం, అనుకూల పరిస్థితులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంగం డెయిరీ పార్లర్ సెంటర్ ప్రారంభోత్సవం

**•పాల్గొన్న ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్**

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:



బీబీనగర్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి రోడ్ లో వల్లేపు సరస్వతి - ఎల్లారావు యాజమాన్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అభివృద్ధి సంగం డెయిరీ పార్లర్ సెంటర్ ను ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆర్యవైశ్య యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో బీబీనగర్ బిఆర్ఎస్ 12వ వార్డ్ సభ్యులు ఆకుల సాయికుమార్,మాజీ వార్డ్ సభ్యులు బెండే ప్రవీణ్, దేవరకొండ శ్రీనివాస్,లోకదాస్ ఉప్పలయ్య, పొట్ట సున్నం ఎల్లస్వామి, టంటం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మెట్టు బ్రదర్స్



జనసముద్రం న్యూస్ /యాదాద్రి భువనగిరి ప్రతినిధి:

బీబీనగర్ మండల పరిధిలోని నెమరగోముల గ్రామానికి చెందిన నామాల బాలమణి - ఆంజనేయులు గౌడ్ దంపతుల కుమారుడు నవీన్ గౌడ్ - కావ్య ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మెట్టు బ్రదర్స్ బీబీనగర్ పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,ఉమ్మడి నల్లగొండ జిల్లా స్టోన్స్ అండ్ క్రషర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి.ఈ వేడుకలో సర్పంచ్ ఎర్రబోతు స్వర్ణలత కృష్ణ,గ్రామ పురోహితులు గౌరీభట్ల ప్రమోద్ కుమార్ శర్మ,నాయకులు కొరిమిల్ల ప్రభాకర్ రెడ్డి,ఆలేటి నర్సింగ్ రావు, నామాల బాలరాజు,ఆముదాల రాజేందర్ గౌడ్,సుంకరి మధు తదితరులు పాల్గొన్నారు.

# నక్కలపల్లిలో చలివేంద్రం ప్రారంభం: ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు సర్పంచ్ మంగళారం యాదయ్య, ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్ చొరవ

జనసముద్రం న్యూస్, మే 08, మొయినాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా:




మొయినాబాద్ (చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి): వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో, ప్రయాణికులు మరియు గ్రామస్థుల దాహార్తిని తీర్చేందుకు మొయినాబాద్ మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామపంచాయతీ బస్ స్టాప్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య మరియు ఉప సర్పంచ్ గౌండ్ల నిరంజన్ గౌడ్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెరుగుతున్న ఎండల దృష్ట్యా ప్రజలకు తాగునీరు అందించి వేసవి వేడి నుండి ఉపశమనం కలిగించడమే ఈ చలివేంద్రం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. గ్రామ ప్రజలు, బాటసారులు ఈ చలివేంద్రాన్ని వినియోగించుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జీవన్ కుమార్, రవీందర్, నాయకులు నీలకంఠం, కృష్ణయ్య, గౌరి రవి, శ్రీకాంత్ గౌరి, జిలాని, నవీన్, సమీర్, శ్రీకాంత్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:



భువనగిరి:–తెలంగాణ విద్యుత్ ఎస్ సి ,ఎస్ టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ నెంబర్ 202/2010 భువనగిరి డివిజన్ అధ్యక్షులు బాలెంల దుర్గయ్య నూతన గృహప్రవేశానికి మరియు దుర్గయ్య కూతుర్ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో ఎస్ సి,ఎస్ టి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం ఆర్ రవీందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ కరంటోతు నరసింహ నాయక్,సెక్రటరీ బోట్ల రాజేశ్వర్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.వారితోపాటు వైస్ ప్రెసిడెంట్ వంగాల మల్లేశం,ఆడెపు శ్రీకాంత్,అసిస్టెంట్ సెక్రటరీ నల్ల మహేష్,ఆర్గనైజింగ్ సెక్రటరీ సిద్దేశ్వర్,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ రమేష్ కుమార్,జయరాజ్,ట్రెజరర్ మంచాల లింగయ్య,బోనగిరి డివిజన్ సెక్రెటరీ కందుకూరి యాదయ్య,డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొట్ల నరేష్,వైస్ ప్రెసిడెంట్ పొడిశెట్టి మహేష్,దాసరి గోవర్ధన్,ఆర్గనైజింగ్ సెక్రటరీ బొద్దుల శివ,అసిస్టెంట్ సెక్రటరీ వీసం శ్రీనివాస్,ట్రెజరర్ భూపతి మల్లేష్,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ భరత్,గద్ద నరసింహ,సీనియర్ నాయకులు సగ్గు బాబురావు,ఉమెన్ రిప్రజెంటేటివ్స్ దొంత భాగ్యలక్ష్మి,పెంబర్తి రేణుక,ఎస్ సి,ఎస్ టి అసోసియేషన్ మెంబర్స్ బాకీ శ్రీనివాస్,రవితేజ,మత్స్యగిరి,మల్లేశం,దాసరి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగల్ విండో చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న వెంకటేష్ గుప్తాను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు.

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.



ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన గంప వెంకటేష్ గుప్తాను. బిఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమనగల్లు సింగల్ విండో కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన వెంకటేష్ గుప్తాను ఆమనగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ ఎనమల్ల రమేష్, బిఆర్ఎస్ మైనార్టీ సెల్ నాయకుడు సయ్యద్ ఖలీల్, సైదులు గౌడ్. పూలమాలలు శాలువలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సింగల్ విండో చైర్మన్ ల పదవీకాలం ముగిసినప్పటి నుంచి సంవత్సర కాలం వారిని కొనసాగించి తదనంతరం నామినేట్ ద్వారా భర్తీ చేసేందుకు ప్రయత్నించిందని తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు మళ్లీ న్యాయమే గెలిచిందని రైతుల పక్షాన సింగల్ విండో వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రైతన్నలు ఎన్నిక ద్వారానే పాలకవర్గాన్ని ఎన్నుకునేటట్టు తీర్పు ఇవ్వడం తోపాటు పాలకవర్గాన్ని కొనసాగించడం పై వారు హర్షం వ్యక్తం చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీబీనగర్ బిఆర్ఎస్ మండల నాయకులు

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:



బీబీనగర్ మండల పరిధిలోని మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ దండెం అనిత - ప్రభాకర్ ల కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బీబీనగర్ మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్,మాజీ రైతు బంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి,ఆర్యవైశ్య యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,బీబీనగర్ మండల్ పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,మండల పార్టీ మాజీ అధ్యక్షులు పిట్టల అశోక్,జిల్లా నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,మాజీ మండల సర్పంచ్ల పురం అధ్యక్షులు మంచాల రవికుమార్,బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నాగేష్,నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాస్,కాటమయ్య గౌడ్,దేవరకొండ శ్రీనివాస్,లోకదాస్ ఉప్పలయ్య,పొట్ట సున్నం ఎల్లస్వామి,టంటం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలి -- జిల్లా కలెక్టర్ అంకిత్.

**●సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్.**





**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** సుజాతనగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలు, కొనుగోలు ప్రక్రియపై సమగ్రంగా ఆరా తీశారు. మొదటగా సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను సమగ్రంగా పరిశీలించారు. ఔట్ పేషెంట్ విభాగం, ఇన్ పేషెంట్ విభాగం, మందుల గది, సిబ్బంది హాజరు నమోదు పత్రాలు, ఔట్ పేషెంట్ రిజిస్టర్‌ను పరిశీలించి రోజువారీగా నమోదవుతున్న కేసుల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రక్తపరీక్షలు, ఇతర నిర్ధారణ పరీక్షల నిర్వహణ, ల్యాబ్ సేవల పరిస్థితి, పరీక్షల ఫలితాలను రోగులకు సమయానికి అందిస్తున్న విధానంపై ఆరా తీశారు. మందుల నిల్వ గదిని పరిశీలించి అందుబాటులో ఉన్న మందుల స్టాక్, అవసరమైన మందుల లభ్యత, రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వార్డులు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోగులకు పరిశుభ్రమైన వాతావరణంలో మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. అనంతరం సుజాతనగర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ, నిల్వలు, రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలు, రవాణా ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యం, మొక్కజొన్న నిల్వల వివరాలను పరిశీలించి కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించి నాణ్యత ప్రమాణాలపై ఆరా తీశారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని, రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండే పరిస్థితి రాకుండా చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. మొక్కజొన్న తరలింపునకు తగినన్ని లారీలు అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. లోడింగ్, రవాణా సమస్యల కారణంగా మొక్కజొన్న కేంద్రంలోనే నిల్వ ఉండిపోతుందని వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వెంటనే తగినన్ని లారీలు ఏర్పాటు చేసి రవాణా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పి.ఆర్-126 రకం ధాన్యంలో "పిన్ పాయింట్ డ్యామేజ్" ఉన్నదనే కారణంతో రైస్ మిల్లర్లు ధాన్యాన్ని స్వీకరించడం లేదని రైతులు వివరించగా, దీనిపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. రైతుల ధాన్యం ఎక్కడా నిల్వ ఉండకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎంతో శ్రమించి పండించిన ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైనన్ని గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, తాగునీరు, తేమ కొలిచే పరికరాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో అధికారులు నిరంతరం అందుబాటులో ఉండి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం రవాణా, నిల్వ, లోడింగ్ తదితర అంశాలలో సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీడీవో భారతి, వైద్య అధికారులు డాక్టర్ రమేష్ కొనుగోలు కేంద్రం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మండేపల్లి మోడల్ స్కూల్ లో ఉచిత సమ్మర్ క్యాంప్



**జనసముద్రం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే 8**
అన్ని పాఠశాల లోని 6వ తరగతి నుండి 9 వ తరగతి చదివే బాల బాలికలు అప్లై చేసుకోవచ్చుప్రిన్సిపాల్ మామిళ్ళ విఠల్‌తంగళ్ల పల్లి మండలం మండేపల్లి లో పి యమ్ శ్రీ ఆదర్శ పాఠశాల మండేపల్లి ఆధ్వర్యంలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం సమ్మర్ క్యాంప్--2026 నిర్వహించబడుతోంది ఈ సమ్మర్ క్యాంప్‌ను మే 11 నుండి మే 25 2026 వరకు ప్రతిరోజూ ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మామిళ్ళ విఠల్ తెలిపారు. మండలం లోని అన్ని పాఠశాల్లో 6 నుండి 9వ తరగతి వరకు చదువుతున్న బాలురు మరియు బాలికలు ఈ క్యాంప్‌లో పాల్గొనవచ్చని తెలిపారు. విద్యార్థులలో సృజనాత్మకత నాయకత్వ లక్షణాలు క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం పెంపొందించే లక్ష్యంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయిఈ సమ్మర్ క్యాంప్‌లో కథా చెప్పడం, వ్యక్తిత్వ వికాసం చిత్రలేఖనం మాక్ పార్లమెంట్ ఔట్ డోర్ గేమ్స్ ఇండోర్ గేమ్స్ యోగా కరాటే కంప్యూటర్ శిక్షణ వంటి విభిన్న కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయివిద్యార్థులు తమ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుని కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని పాఠశాల యాజమాన్యం కోరింది. ఆసక్తి గల విద్యార్థుల తల్లిదండ్రులు వెంటనే మొ. హనీఫ్ ట్రైనర్ 9966638445 గారిని సంప్రదించి తమ పిల్లలను నమోదు చేయించాలని సూచించారు

## జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన బాంబు డిస్పోజల్ బృందం సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** భద్రతా బలగాలతో పాటు సంయుక్తంగా నిర్వహించిన సెర్చ్ ఆపరేషన్లలో మావోయిస్టులకు సంబంధించిన 06 డంప్ లను, 05 ఆయుధాలను స్వాధీనం చేసుకోవడంలో సమర్థవంతంగా విధులను నిర్వర్తించిన జిల్లా బాంబు డిస్పోజల్ బృందం సభ్యులను ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు ఏర్పాటు చేసినటువంటి 10 ఐ.ఇ.డి లను కనుగొని వాటిని అత్యంత చాకచక్యంగా నిర్వీర్యం చేసిన బీడీ టీం సిబ్బందిని అభినందిస్తూ క్లిష్ట పరిస్థితులలో బీడీ టీం ప్రదర్శించిన సమయస్ఫూర్తి, ధైర్యసాహసాలు ఎంతో గర్వకారణమని కొనియాడారు. సిబ్బందికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పలు సూచనలు చేస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ అటవీ ప్రాంతాలలో తనిఖీలు చేసేటప్పుడు నిర్ణీత నిబంధనలను కచ్చితంగా పాటించాలని, స్వీయ రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచనలు చేశారు. నూతన ఉత్సాహంతో పనిచేస్తూ ప్రతిభ కనబరిచిన 12 మంది బీడీ టీం పోలీస్ సిబ్బందిని శుక్రవారం ఎస్పీ అభినందిస్తూ వారికి ప్రశంసా పత్రాలు, రివార్డులను అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆపరేషన్స్ రవి, బీడీ టీం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వార్డు సభ్యులు గొట్టిముక్కల నరేందర్ రెడ్డి



**జనసముద్రం న్యూస్ /యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
బీబీనగర్ మండల పరిధిలోని మహాదేవ్ పూర్ గ్రామ సర్పంచ్ దండెం అనిత - ప్రభాకర్ ల కుమార్తె శాలిని - సత్య సాయి ల వివాహ వేడుకకు మరియు నెమరగోముల గ్రామానికి చెందిన నామాల బాలమణి - ఆంజనేయులు గౌడ్ ల కుమారుడు నవీన్ గౌడ్ - కావ్యల వివాహ వేడుకకు మరియు దేవరకొండ నాగమణి - లక్ష్మయ్య ల కుమారుడు ప్రభాకర్ - పూజ మల్లిక ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నెమరగోముల గ్రామ వార్డు సభ్యులు గొట్టిముక్కల నరేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గడ్డం నర్సింగ్ రావు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆముదాల శ్రీధర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎండి సాదక్, పొగాకు పరమేష్, వివిధ పార్టీల నాయకులు నాయకులు చేగురి కృష్ణ, చేగురి నరసింహ, కృష్ణారెడ్డి, పంపరి ఎల్లయ్య, తంతరపల్లి భాస్కర్, నామాల బాలరాజు, ఆముదాల శ్రీనివాస్, కొలిచెలిమే దయాకర్, ఆముదాల రాజేందర్ గౌడ్, గడ్డం రమేష్, ఆముదాల ఆంజనేయులు, సౌశీల్, ఊదరి నాగరాజు, ఆలకుంట్ల ఐలయ్య, నెమరగోముల వెంకటేష్, ఆముదాల గణేష్, చంద్రగాని శ్రీధర్, కొలిచెలిమే అనిల్, పంపరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కాజిపల్లి గ్రామంలో పశు వైద్య శిబిరం,



**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 8:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రవేశపెట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా మంచిర్యాల జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో భీమారం మండలంలోని ఖాజీ పల్లి గ్రామంలో భీమారం మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాకేష్ శర్మ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు, పశువైద్యాధికారి డాక్టర్ రాకేష్ శర్మ మాట్లాడుతూ వేసవి కాలంలో వేడి నుండి పశువులను, గొర్రెలను, మేకలను, సంరక్షించుకునే విధానం పై అవగాహన కల్పించారు, భీమారం మండలం వ్యవసాయ అధికారిఏ .సుధాకర్, రైతులకు నేచురల్ ఫామింగ్ గురించి అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో కాజిపల్లి గ్రామ సర్పంచ్ కొండ శ్యామల-చందు, ఉప సర్పంచ్ డి. లక్ష్మి- కుమారస్వామి , గోపాలమిత్ర సిబ్బంది సంపత్, రమేష్ కుమార్ పాల్గొన్నారు

# ఉపాధి కూలీలకు పనిముట్లను పంపిణీ చేసిన... సర్పంచ్ & ఉప సర్పంచ్ లు.

**●పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న నాయకుడు ... ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు .**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**



మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారి ఆదేశాల మేరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం.ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద పనిచేసే రోజువారి కూలీలకు పనిముట్లు, గడ్డపార, ప్లాస్టిక్ బేషన్ లను పంపిణీ చేసిన సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ గార్లు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో కూలీలకు ఉపాధి పని కల్పించడంతో పాటు, వారి పనికి కావాల్సిన పనిముట్ల అందజేయటం అలాగే పని ప్రదేశంలో రక్షణ ప్రమాణాలు పాటించడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం ఉపాధి కూలీలను పూర్తిగా విస్మరించిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న గొప్ప నాయకుడు అన్నారు.
ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డి శ్రీకాంత్, గ్రామీణ ఉపాధి హామీ పని మెట్లు శ్రావణి సాయి, వినీత, సుస్మిత మరియు ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# మద్దూర్ గేట్ వద్ద చైన్ స్నాచింగ్ కలకలం



**జనసముద్రం న్యూస్ మే 08 చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి:**
షాబాద్ మండలం, ముద్దూర్ గేటు వద్ద గుర్తుతెలియని దుండగులు ఒక మహిళ మెడలోని మంగళసూత్రాన్ని అపహరించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బుగ్గోనిగూడకు చెందిన భారతమ్మ రోడ్డుపై వెళ్తుండగా, ఒకే బైక్‌పై వచ్చిన ముగ్గురు దుండగులు ఆమె మెడలోని మంగళసూత్రాన్ని లాక్కొని వేగంగా పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. నిందితులను పట్టుకోవడానికి పరిసర ప్రాంతాల్లోని సీసీ టీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్నారు.

# గ్రామస్తుల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత

**-సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్**



**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
బీబీనగర్:-గ్రామస్తుల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత అని, ప్రమాదాల నివారణలో భాగంగా రంగాపురం మరియు రైల్వే ఫ్లైఓవర్ ప్రధాన రహదారులపై నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి స్పీడ్ బ్రేకర్లను (బ్రేక్ కట్టలను) ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో వాహనాల వేగం కారణంగా చిన్నపాటి ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని గమనించి, ప్రజల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా పాఠశాలలు, రద్దీగా ఉండే కూడళ్ల వద్ద వాహనదారులు వేగాన్ని నియంత్రించేలా ఈ బ్రేక్ కట్టలను శాస్త్రీయంగా నిర్మించారు. ఈ సమస్యపై స్పందించి స్పీడ్ బ్రేకర్ ఏర్పాటుచేసిన హైవే అధికారులకు ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్, సోమ శివ, బుర్ర సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.





# మెరుగైన వైద్యం అందించండి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 8**
ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో అసిస్టెంట్ హెల్పర్ గా విధులు నిర్వహిస్తున్న ధ్యాప లక్ష్మణ్ విద్యుత్తు మరమ్మత్తుల నిమిత్తమై ట్రాన్స్ఫార్మర్ వద్ద పనులు నిర్వహిస్తుండగా విద్యుత్ ఘాతానికి గురై కింద పడిపోయాడు కుడి చేతి విరగగా తక్షణమే స్థానిక ఓ ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. విషయం తెలుసుకున్న గొల్లపల్లి



# అడవిలో ప్రియాంక పోరు

'ది బ్లఫ్'లో ఇటీవలే సముద్రపు దొంగ పాత్రలో కనిపించి ప్రేక్షకుల్ని అదరగొట్టింది కథానాయిక ప్రియాంక చోప్రా. ఇప్పుడామె ఓ సర్వైవల్ థ్రిల్లర్‌తో అలరించడానికి సన్నద్ధమవుతోంది. ప్రియాంక, ఓర్లాండో బ్లూమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'రీసెట్'. మాట్ స్మక్లర్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ హాలీవుడ్ చిత్రాన్ని అధికారికంగా ప్రకటిస్తూ.. సామాజిక మాధ్యమాల వేదికగా ఓ పోస్ట్ పెట్టింది ప్రియాంక. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ.. "ఆకర్షణ, అనుమానం రెండూ ఏకకాలంలో కనిపించే జంట కోసం నేను వెతికాను. ప్రియాంక, ఓర్లాండో ఈ పాత్రలకు వంద శాతం న్యాయం చేయగలరని నమ్ముతున్నాను. వారి మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా ఉంటుంద"న్నారు. అడవిలో చిక్కుకున్న ఓ మహిళ చేసే పోరాటం చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని, ఆగస్టులో దీన్ని పట్టాలెక్కించడానికి సన్నాహాలు చేస్తున్నారని చిత్ర వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ప్రియాంక 'వారణాసి'తో బిజీగా ఉంది.

# పెద్ది మూవీ అమెరికాలో రికార్డుల సృష్టి భారీగా అమ్ముడైన ప్రీ రిలీజ్ టిక్కెట్లు




సాధారణంగా ఒక సినిమా బాక్సాఫీస్ సత్తా ఏంటో తెలియాలంటే థియేట్రికల్ ట్రైలర్ రిలీజ్ అయ్యే వరకు వేచి చూడాలి. ట్రైలర్ ఇచ్చే కిక్కును బట్టే ఆ సినిమా మార్కెట్ పొటన్షియాలిటీ ఆధారపడి ఉంటుంది. కానీ, కొన్ని సినిమాలు మాత్రం ఈ లెక్కలకు అతీతం. కేవలం క్రేజీ కాంబినేషన్ మీద ఉన్న నమ్మకం, హీరో ఇమేజ్ ఇచ్చే ధైర్యంతోనే అంచనాలు ఆకాశాన్ని తాకుతుంటాయి. ఇప్పుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ , సెన్సేషనల్ డైరెక్టర్ బుచ్చిబాబు సాన కాంబినేషన్‌లో వస్తున్న పెద్ది సినిమా సరిగ్గా ఇదే మ్యాజిక్ చేస్తోంది.పెద్ది సినిమా అనౌన్స్ చేసినప్పటి నుంచి కూడా అంచనాలు ఆకాశాన్ని తాకుతూనే ఉన్నాయి. ఇక రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న కొద్దీ పెద్ది రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తోంది. ఇంకా ట్రైలర్ కూడా బయటకు రాకముందే నార్త్ అమెరికాలో రికార్డుల వేట మొదలైపోయింది. బుకింగ్స్ ప్రారంభించిన కేవలం నాలుగు గంటల్లోనే 100ఐ మార్కును దాటి సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇప్పటి వరకు ఏ భారతీయ సినిమాకు సాధ్యం కాని రీతిలో, అతి తక్కువ సమయంలో ఈ మైలురాయిని చేరుకోవడం ఒక్క రామ్ చరణ్‌కే చెల్లింది. మెగా అభిమానులు కళ్ళలో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్న జూన్ 3వ తేదీ రానే వస్తోంది. ఆ రోజు ఓవర్సీస్‌లో భారీ ఎత్తున ప్రీమియర్లతో పెద్ది జాతర మొదలుకానుంది. ఇప్పటి వరకు విడుదలైన టీజర్స్, స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఆ రా అండ్ రస్టిక్ లుక్స్ సినిమాపై విపరీతమైన ఆసక్తిని పెంచుతున్నాయి. ఇప్పటికే పెద్ది నుంచి రిలీజైన పాటలు, విజువల్స్ చార్ట్ బస్టర్స్ గా నిలిచాయి. అదేవిధంగా త్వరలో రాబోయే థియేట్రికల్ ట్రైలర్ సినిమాపై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లడం ఖాయం. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా, అభిమానులను ఊర్రూతలూగించేలా బుచ్చిబాబు.. ప్రతి సీన్‌ను చెక్కినట్లు తెలుస్తోంది. పెద్ది ఒక ఎమోషనల్ అండ్ మాస్ ఎంట్టంల్గ÷నర్ అని, ఎక్కడా తగ్గకుండా హై వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లతో ఈ చిత్రం ఉండబోతోందని సినిమా యూనిట్ చెప్పుకొస్తోంది. పాన్ ఇండియా వైడ్ గా పెద్ది మేనియా ఇప్పుడిప్పుడే మొదలైంది. బాక్సాఫీస్ వద్ద రికార్డులను తిరగరాయడానికి, సరికొత్త బెంచ్ మార్క్ సెట్ చేయడానికి గ్లోబల్ స్టార్ సిద్ధమైపోయాడు. మరి ఈ సినిమా థియేటర్లలో ఎలాంటి ప్రకంపనలు సృష్టిస్తుందో చూడాలంటే మరికొద్ది రోజులు వేచి చూడాల్సిందే.

# త్రిష- విజయ్‌ల పెళ్లి అంటూ..వార్తలు చక్కర్లు



త్రిష కృష్ణన్. ప్రస్తుతం తమిళ్ ఇండస్ట్రీలోనే కాదు తెలుగు ఇండస్ట్రీలో కూడా ఈ పేరు మార్మోగిపోతోంది. ఒకప్పుడు సినిమాల ద్వారా గుర్తింపు తెచ్చుకున్న త్రిష.. ఇప్పుడు దళపతి విజయ్ తో ప్రేమాయణం నడిపిస్తోంది అనే వార్తల వలన గుర్తింపు తెచ్చుకొంటోంది. విజయ్ ఎన్నికల్లో గెలవడానికి ప్రధాన కారణం త్రిష అనే చెప్పుకొస్తోన్నారు. త్రిష కోసం విజయ్.. తన భార్య సంగీతకు విడాకులు ఇవ్వనున్నాడు. ఈ విషయాన్ని సంగీతనే అధికారికంగా తెలిపింది. ఎలక్షన్స్ ముందు విజయ్ – త్రిష రిలేషన్ ని తప్పు అన్నవాళ్ళే గెలిచాకా ఈ జంట పెళ్ళి చేసుకోవాలని కోరుకోవడం గమనార్హం. రికార్డ్ విజయాన్ని అందుకున్న విజయ్.. త్వరలోనే సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నాడు. ఇక దాని తరువాత త్రిషను ఆయన రెండో పెళ్ళి చేసుకుంటున్నాడని కోలీవుడ్ మీడియాలో కథనాలు వెల్లువెత్తుతున్నాయి. అధికారికంగా సంగీతతో విడాకులు తీసుకున్నాకా.. విజయ్, త్రిష మెడలో తాళి కట్టనున్నాడట. 999 లో విజయ్, సంగీతను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఈ జంటకు ఇద్దరు పిల్లలు. ఇక త్రిష, విజయ్ జీవితంలోకి వచ్చాకా భార్యాభర్తల మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. చాలాకాలంగా సంగీత, విజయ్ కి దూరంగా పిల్లలతో కలిసి ఉంటుంది. ఇక ఎన్నికల ముందు సంగీత.. తన భర్త నుంచి విడాకులు కావాలని కేసు వేయడం సంచలనంగా మారింది. తన భర్తకు వేరే నటితో ఎఫైర్ ఉందని, అందుకే అతని నుంచి విడాకులు కోరుకుంటున్నట్లు ఆమె తెలిపింది. ప్రస్తుతం విజయ్ – సంగీత విడాకుల కేసు ఫ్యామిలీ కోర్టులో ఉంది. అతి త్వరలోనే వీరి విడాకులు మంజూరు కానున్నాయని, ఆ తరువాత విజయ్– త్రిష పెళ్ళి చేసుకోబోతున్నారని అంటున్నారు.

# పల్లెటూరు ప్రేమకథ..'గోదారి గట్టుపైన'




మేం ఫేమస్ చిత్రంతో యూత్ ఆడియెన్స్‌కు చేరువైన సుమంత్ ప్రభాస్, సుదీర్ఘ విరామం తర్వాత నటించిన తాజా చిత్రం 'గోదారి గట్టుపైన'. ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే గోదావరి తీర ప్రాంత నేపథ్యంలో, తండ్రీకూతుళ్ల మధ్య ఉండే సున్నితమైన భావోద్వేగాల మధ్య దర్శకుడు సుభాష్ చంద్ర ఈ చిత్రంను తెరకెక్కించారు. కోనసీమలోని ఓ మారుమూల గ్రామంలో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేసే శ్యామ్ బాబు (జగపతిబాబు)కు తన కూతురు మాయ (నిధి ప్రదీప్) అంటే ప్రాణం. ఆమె సంతోషమే తన ప్రపంచంగా బ్రతుకుతుంటాడు. అయితే, మాయ జీవితంలోకి ఆటో డ్రైవర్ రాజు (సుమంత్ ప్రభాస్) ప్రవేశించడంతో కథ మలుపు తిరుగుతుంది. వీరిద్దరి మధ్య చిగురించిన ప్రేమ, భిన్నమైన సామాజిక నేపథ్యాల కారణంగా తండ్రీకూతుళ్ల మధ్య ఎలాంటి సంఘర్షణకు దారితీసింది? చివరకు ప్రేమ గెలిచిందా లేక తండ్రి బాధ్యత గెలిచిందా? అనేదే ఈ చిత్ర ప్రధానాంశం. తెలంగాణ యాసకు అలవాటు పడిన సుమంత్, ఈ సినిమాలో గోదావరి యాసను ఎంతో సహజంగా పలికించి ఆశ్చర్యపరిచారు. ఆటో డ్రైవర్ పాత్రలో ఆయన నటన పరిణతి చెందింది. కూతురి భవిష్యత్తు కోసం ఆరాటపడే సగటు తండ్రి పాత్రలో జగపతిబాబు మరోసారి తన నటనా విశ్వరూపాన్ని ప్రదర్శించారు. సినిమాకు ఆయనే ప్రధాన బలం. తొలి సినిమా అయినప్పటికీ, భావోద్వేగపూరితమైన సన్నివేశాల్లో నిధి చక్కటి ప్రతిభ కనబరిచారు. నెల్లూరు సుదర్శన్ మార్క్ కామెడీ సినిమాకు పెద్ద ఎసెట్. బోరింగ్ సీన్స్‌లో కూడా తన పంచ్‌లతో థియేటర్‌లో నవ్వులు పూయించారు. దర్శకుడు సుభాష్ చంద్ర పాత కథనే తీసుకున్నప్పటికీ, దానికి భావోద్వేగాలను అద్ది తెరకెక్కించిన తీరు బాగుంది. సాయి సంతోష్ సినిమాటోగ్రఫీ గోదావరి అందాలను, ప్లలెటూరి వాతావరణాన్ని వెండితెరపై అద్భుతంగా ఆవిష్కరించింది. నాగవంశీ అందించిన నేపథ్య సంగీతం సన్నివేశాలను ఎలివేట్ చేయడంలో సక్సెస్ అయింది. సినిమా ప్రథమార్థం ప్రేమకథ మరియు కామెడీతో సరదాగా సాగిపోతుంది. సెకండాఫ్ పూర్తిగా ఎమోషన్స్ మీద ఆధారపడింది. కొన్ని చోట్ల కథ నెమ్మదించినట్లు అనిపించినా, క్లైమాక్స్ వైపు వెళ్లేకొద్దీ తండ్రీకూతుళ్ల బంధం ప్రేక్షకులను కదిలిస్తుంది. 'అమ్మ బాగుంటేనే ఇల్లు బాగుంటుంది', 'అతను ఫ్యాక్టరీకి కాదు.. కుటుంబానికి సెక్యూరిటీ గార్డ్' వంటి సంభాషణలు మనసును హత్తుకుంటాయి. మొత్తానికి 'గోదారి గట్టుపైన' ఎటువంటి ఆర్భాటాలు లేకుండా సాగే ఒక స్వచ్ఛమైన కుటుంబ కథా చిత్రం. వేసవి సెలవుల్లో కుటుంబంతో కలిసి చూడదగ్గ ఒక పాజిటివ్ ఫ్యామిలీ డ్రామాగా దీనిని అభివర్ణించవచ్చు.

## ఓటిటిలోకి వచ్చేస్తోన్న దురంధర్-2

బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన భారీ స్పై యాక్షన్ థ్రిల్లర్ ధురంధర్ 2 ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. థియేటర్లలో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకున్న ఈ సినిమా డిజిటల్ విడుదల కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, తాజాగా ఓటీటీ విడుదల తేదీపై స్పష్టత వచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా అద్భుత వసూళ్లు సాధించి సంచలనం సృష్టించింది. ఇప్పుడు మే 15 నుంచి ఈ సినిమా ఓటీటీలో ప్రసారం కానుందని సినీ వర్గాలు వెల్లడిస్తున్నాయి.ఈ సినిమాకు సంబంధించిన మరో ఆసక్తికర అంశం ఏమిటంటే.. 'ధురంధర్ 2' ఒకేసారి రెండు ప్రముఖ ఓటీటీ వేదికల్లో విడుదల కానుంది. భారతదేశంలో ఈ చిత్రం జియో హాట్‌స్టార్‌లో అందుబాటులోకి రానుండగా, విదేశీ ప్రేక్షకుల కోసం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ చేయనున్నారు.

అంతేకాకుండా ఈ సినిమాను కేవలం హిందీలోనే కాకుండా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో కూడా విడుదల చేయనున్నారు. దీంతో దక్షిణాది ప్రేక్షకులు కూడా తమ భాషలో ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్‌ను ఆస్వాదించే అవకాశం పొందుతున్నారు. మరో ప్రత్యేకత ఏమిటంటే.. థియేటర్లలో ప్రదర్శించిన సాధారణ వెర్షన్‌కు భిన్నంగా, ఓటీటీలో 'రా అండ్ అన్‌కట్' వెర్షన్‌ను విడుదల చేయనున్నట్లు సమాచారం. అంటే థియేటర్లలో చూపించని కొన్ని ప్రత్యేక సన్నివేశాలు కూడా ఓటీటీ వెర్షన్‌లో ఉండనున్నాయి. దీంతో అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది. 2025 చివర్లో విడుదలైన 'ధురంధర్' చిత్రానికి కొనసాగింపుగా వచ్చిన ఈ సీక్వెల్ మార్చి 19, 2026న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదలైన మొదటి రోజు నుంచే అద్భుత స్పందన అందుకున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు నమోదు చేసింది. ప్రపంచవ్యాప్తంగా రూ.1800 కోట్లకు పైగా వసూళ్లు సాధించి భారతీయ సినీ చరిత్రలో అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రాల్లో రెండో స్థానానికి చేరుకుంది. ఈ జాబితాలో మొదటి స్థానంలో 'దంగల్' కొనసాగుతుండగా, 'బాహుబలి 2'ను వెనక్కి నెట్టి 'ధురంధర్ 2' రెండో స్థానాన్ని దక్కించుకోవడం విశేషంగా మారింది. ఈ చిత్రాన్ని దర్శకుడు ఆదిత్య ధర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించారు. సినిమాలో సారా అర్జున్, అర్జున్ రాంపాల్, సంజయ్ దత్, మాధవన్ కీలక పాత్రల్లో నటించారు. భారీ యాక్షన్ సన్నివేశాలు, స్పై నేపథ్యం, ఉత్కంఠభరిత కథనం, అద్భుత విజువల్స్‌తో తెరకెక్కిన 'ధురంధర్ 2' ఓటీటీలో కూడా అదే స్థాయి స్పందన అందుకుంటుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

## సతీలీలావతితో ఏంచెప్పాలనుకున్నారో..?

# రొటీన్ కథతో బోరింగ్ సినిమా



దాదాపు పదిహేనేళ్ళ క్రితం 'అందాల రాక్షసి' తో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ఉత్తరాఖండ్ బ్యూటీ లావణ్య త్రిపాఠి ఇవాళ తెలుగువారింటి కోడలు. కథానాయకుడు వరుణ్ తేజ్ తో ఆమె వివాహం 2023లో అయ్యింది. పెళ్ళికి ముందు లావణ్య త్రిపాఠి ఉమెన్ సెంట్రిక్ మూవీ 'హ్యాపీ బర్త్ డే' చేసింది. పెళ్ళి తర్వాత మరోసారి అదే తరహాలో 'సతీ లీలావతి' సినిమాలో టైటిల్ రోల్ ప్లే చేసింది. అప్పట్లో 'హ్యాపీ బర్త్ డే' ఆమెకు చేదు అనుభవాన్ని అందించింది. మరి ఇప్పుడు 'సతీ లీలావతి' ఎలాంటి అనుభవాన్ని అందించిందో చూద్దాం. చిన్నప్పటి నుండి తల్లిదండ్రులు (పవిత్ర లోకేష్, నరేశ్) చీటికీమాటికి కీచులాడుకోవడంతో చిన్నారి లీల (లావణ్య త్రిపాఠి) మానసికంగా బాగా డిస్టర్బ్ అవుతుంది. పెరిగి పెద్దయ్యాక సైకియాట్రిస్ట్ రామ్ సేతు (దేవ్ మోహన్) ఆమెలో కాన్ఫిడెన్స్ లెవల్స్ పెంచుతాడు. సేతులోని గుడ్ క్వాలిటీస్ నచ్చి అతన్నే ఆమె పెళ్ళాడుతుంది. సేతు కారణంగా ఆమె మూడేళ్ళలో స్టార్ డైరెక్టర్ గా ఎదుగుతుంది. అక్కడ నుంచే ఆమె కష్టాలు మొదలవుతాయి. భార్య షూటింగ్స్ బిజీలో తనను పట్టించుకోక పోవడంతో సేతు డిప్రెషన్ కు లోనవుతాడు. ఆ సమయంలో నర్స్ నికోలా సెబాస్టియన్ (మడోన్నా సబాస్టియన్) కు దగ్గరవుతాడు. భార్యకు విడాకులిచ్చి... నికోలాను పెళ్ళి చేసుకోవాలని సేతు అనుకుంటాడు. ఆ విషయాన్ని లీలకు చెప్పినప్పుడు ఆమె ఎలా రియాక్ట్ అయ్యింది? ప్రేమించి మరి పెళ్ళి చేసుకున్న భర్త దూరం అవుతాడని తెలిసి ఆమె ఎలాంటి నిర్ణయం తీసుకుంది? ఈ ప్రేమజంట విడిపోయిందా? తప్పులు దిద్దుకుని జీవితాన్ని కొనసాగించిందా? దానికి దారి తీసిన పరిస్థితులు ఏమిటీ? అనేదే ఈ సినిమా కథ. చిన్న చిన్న కారణాల వల్ల భార్య భర్తలు విడిపోవడం చూస్తున్నాం. ఈ కథలోనూ అలాంటి సిల్లీ రీజనే దర్శకుడు తీసుకున్నాడు. భార్య దర్శకురాలని తెలిసి, ఆమె తనకు తగినంత సమయం ఇవ్వలేదని గుర్తించి, అదీ సైకాలజిస్ట్ అయిన ఓ వ్యక్తి అదే కారణంతో ఆమెకు విడాకులు ఇవ్వాలను కోవడం సిల్లీగా అనిపిస్తుంది. విడాకులు తీసుకోబోతున్న ప్రేమజంట అనేది ఈ మూవీలోని బేసిక్ పాయింట్! అందుకు కారణంగా చూపించిన పాయింట్ చాలా బలహీనంగా ఉండటంతో ఆ తర్వాత వచ్చే ఏ సన్నివేశాలతోనూ ప్రేక్షకుడు కనెక్ట్ కాలేని పరిస్థితి నెలకొంది. భార్యాభర్తలు ఎలాంటి అభిప్రాయభేదాలు ఉన్నా కలిసి కాపురం చేయాలంటూ లీల తల్లిదండ్రులనే దర్శకుడు ఉదాహరణగా చూపుతాడు. ఈ పాయింట్ ఎన్నో సినిమాలలో చూపించిందే! అందులో కొత్తదనం లేదు. భార్యను అపార్థం చేసుకుని దూరం అవ్వాలనుకున్న భర్త తిరిగి తప్పు తెలుసుకుని భార్యకు దగ్గరయ్యే కథలు కోకొల్లలుగా వచ్చాయి. కాకుంటే ఇందులో హీరోయిన్ డైరెక్టర్. ఆమె ప్రొఫెషన్ ను బేస్ చేసుకుని కొన్ని కామెడీ సీన్ ను దర్శకుడు తాతినేని సత్య తెరకెక్కించాడు. కానీ ఆ సన్నివేశాలు పేలవంగా ఉండి, ప్రేక్షకుడి సహనాన్ని పరీక్షించాయి. దాంతో సినిమా ప్రారంభం నుండి ముగింపు వరకూ ఏదో కంగాళీగా సాగినట్టే అనిపిస్తుంది. నటీనటుల విషయానికి వస్తే లావణ్య త్రిపాఠి తెరమీద అందంగా ఉంది. కథానుగుణంగా యాక్షన్ సీన్స్ కూడా చేసింది. కాకపోతే సెంటిమెంట్ సీన్స్ పండించలేకపోయింది.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శనివారం ,మే,09,2026

# ప్రత్యేక నోడల్ అధికారిగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



నెల్లూరు, మే8, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

సచివాలయంలో నిర్వహించిన జిల్లా కలెక్టర్లు సదస్సు 4.7 భాగంగా బెస్ట్ ప్రాక్టీసెస్ లో గుర్తించిన తొమ్మిది విభాగాలకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ను ల్యాండ్ డిస్ప్యూటీ రిజాల్వ్ చేసే విధానికి ప్రత్యేక నోడల్ అధికారిగా నియమించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ లిటిగేషన్ లేకుండా భూవివాదాలను పరిష్కరించే చతురత, మాటకరితనం హిమాన్షు శుక్లా సొంతమని దానిని గుర్తించి ప్రత్యేక నోడల్ అధికారిగా నియమించడం జరిగిందన్నారు. గుర్తించిన తొమ్మిది విభాగాలలో బెస్ట్ ప్రాక్టీస్ ను అమలుపరిచేందుకు జిల్లా కలెక్టర్లను నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందని ముఖ్యమంత్రి వెల్లడించారు.

# వల్లభాపురంలో భక్తి పారవశ్యంతో హనుమాన్ శోభాయాత్ర

## జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన వల్లభాపురం





ఎల్కతుర్తి మే 08,(జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేంద్రంలోని వల్లభాపురం గ్రామం లో గురువారం సాయంత్రం హనుమాన్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల దీక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ శోభాయాత్రకు గ్రామమంతా భక్తిమయ వాతావరణం నెలకొంది.

గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం శోభాయాత్ర ప్రారంభమైంది.

భజనలు, మంగళ వాయిద్యాలు, జై శ్రీరామ్ నినాదాలతో గ్రామ వీధులన్నీ మార్మోగిపోయాయి. శోభాయాత్రలో యువకులు కాషాయ జెండాలతో ఆకట్టుకోగా, మహిళలు హారతులు పట్టి స్వామివారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. శోభాయాత్రలో హనుమంతుని విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. చిన్నారులు సంప్రదాయ వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని, ప్రతి సంవత్సరం ఇదే విధంగా భక్తిశ్రద్ధలతో హనుమాన్ శోభాయాత్ర నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమం మొత్తం పోలీసుల పర్యవేక్షణలో ప్రశాంతంగా సాగింది.

# మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

- యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువజన నాయకులు




ఎల్కతుర్తి, మే 8: (జనసముద్రం)

గౌరవ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య ఆధ్వర్యంలో యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎర్రోళ్ల చైతన్య మాట్లాడుతూ, ప్రజాసేవలో రక్తదానం అత్యున్నతమైన సేవ అని, "అన్నిటికన్నా గొప్ప దానం రక్తదానం" అని పేర్కొన్నారు. రక్తదానం ద్వారా ఒకరి ప్రాణాలను కాపాడే అవకాశం లభిస్తుందని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ రక్తదానం పట్ల అవగాహన పెంచుకొని అవసరమైన సమయంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజాసేవలో మరింత విజయవంతంగా ముందుకు సాగాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.

# పోలవరం సాగునీటి ప్రాజెక్టు మాత్రమే కాదు..

## ప్రపంచస్థాయి టూరిజం హబ్





తూర్పుగోదావరి/సీతానగరం/మే 08/ జనసముద్రం న్యూస్ :

పోలవరం ప్రాజెక్టును కేవలం సాగునీటి ప్రాజెక్టుగానే కాకుండా, ప్రపంచం గర్వించదగ్గ ఎకో-టూరిజం డెస్టినేషన్‌గా అభివృద్ధి చేయాలని రాజానగరం నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకుడు ఏపీఆర్ చౌదరి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పురుషోత్తపట్నం గ్రామంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజమహేంద్రవరం నుండి తూర్పు కనుమలు, పాపికొండల మధ్య భద్రాచలం వరకు గోదావరి వెంబడి ఆధ్యాత్మిక, వారసత్వ, ఎకో, రివర్ మరియు క్రూజ్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని, రాజమహేంద్రవరం నుండి పురుషోత్తపట్నం (పోలవరం ప్రాజెక్ట్) వరకు గోదావరి ఎడమ గట్టు వెంబడి రివర్ ఫ్రంట్ పనులను చేపట్టాలని, ఐల్యాండ్ టూరిజం, వివిధ రకాల బోటింగ్ మోడళ్లు, టూరిజం హబ్స్ మరియు సర్క్యూట్‌లను ఏర్పాటు చేసి దీనిని ఒక ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా మార్చాలని కోరారు. ఈ పర్యాటక అభివృద్ధి పనులన్నింటినీ 2027 గోదావరి పుష్కరాల లోపు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే కాకుండా, పర్యాటక రంగంలో దేశానికే ఒక 'రోల్ మోడల్'గా నిలవనుంది. ఏటిగట్టు ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేరుస్తూ, దీనిని టూరిజం హబ్‌గా మార్చాలని కోరుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వినతిపత్రం అందజేయడం కోసం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి,కలగరసర్వరాయుడు,పాలడుగులశ్రీవిద్య, మట్టాడి వెంకట రమణ,గూడపాటి జయరామ్ ,మండ వెంకటేశ్వరావు,మట్టాడి రామతులసి దేవి,చల్లమల్ల సుజిరాజు,గుర్రం భాస్కర్,షేక్ మీరా షరిఫ్,కలగర బాల కృష్ణ,మండ రాంబాబు తదితర గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారం తోనే సంతృప్తి :-పొత్తూరి రామరాజు







నరసాపురం మే 08 జనసముద్రం
పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్

నర్సాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరిగింది. ఈ వేదిక ద్వారా నియోజకవర్గ ప్రజలు మరియు పార్టీ కార్యకర్తల నుండి ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, రోడ్లు, డ్రైనేజీలు తదితర స్థానిక సమస్యలపై వినతులు, ఫిర్యాదులు స్వీకరించబడినాయి. అందిన ప్రతి సమస్యను సవివరంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించితక్షణ పరిష్కారానికి చర్యలు ప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, నరసాపురం పట్టణ అధ్యక్షులు ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చైర్మెన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు, సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు అధికారి అనంత రామారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు, మాజీ మహిళా కమిషన్ సభ్యురాలు డా. శిరిగినీడి రాజ్యలక్ష్మి, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు తిరుమాని శశిదేవి, నరసాపురం పట్టణ అధ్యక్షురాలు కొలచన శ్రీ పద్మ, మరియు నరసాపురం నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# యాంటీ క్రైమ్ బ్యూరో ఆఫ్ ఇండియా ఏపీ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీగా

## అచ్యుత సూర్యచంద్ర వరప్రకాష్ నియామకం.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
మే 8 ద్వారకాతిరుమల ప్రతినిధి.


సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేస్తున్న అచ్యుత సూర్యచంద్ర వరప్రకాష్‌కు కీలక బాధ్యతలు దక్కాయి. యాంటీ క్రైమ్ బ్యూరో ఆఫ్ ఇండియా సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ (క్రైమ్ ఇన్ఫర్మేషన్ సెల్) గా ఆయనను నియమించింది. ఈ మేరకు సంస్థ జాతీయ అధ్యక్షుడు నియామక పత్రాన్ని అధికారికంగా జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నేరాల నియంత్రణలో ప్రజలను భాగస్వామ్యం చేయడం, అవినీతి ,అరాచకత్వానికి వ్యతిరేకంగా విస్తృత అవగాహన కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం, బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూర్చేలా ప్రభుత్వం మరియు పోలీసు యంత్రాంగంతో పూర్తిస్థాయిలో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని వెల్లడించారు. సూర్యచంద్ర వరప్రకాష్ నియామకం పట్ల పలువురు సామాజిక కార్యకర్తలు, మేధావులు , ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన నియామకం పట్ల అభినందనలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో సంస్థ రాష్ట్రంలో పటిష్టంగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# నరసాపురంలో అక్రమ కలప నరికివేత



- యథేచ్ఛగా రవాణా
- పట్టించుకోని సంబంధిత అధికారులు




నరసాపురం మే 8 జనసముద్రం
పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం నియోజకవర్గం నరసాపురం పరిసర ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా కలప చెట్ల నరికివేత, రవాణా జోరుగా కొనసాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలు, గ్రామ శివార్లలోని విలువైన చెట్లను రాత్రి వేళల్లో నరికి ట్రాక్టర్లు, భారీ లోడింగ్ వాహనాల ద్వారా నరసాపురం టౌన్ బస్టాండ్ ప్రాంతం లో ఉన్న కోత మిషన్కు తరలిస్తున్నారని సమాచారం.

అధికారుల పర్యవేక్షణ లోపంతో కలప మాఫియా రెచ్చిపోతున్నదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి ముప్పు కలిగించే ఈ అక్రమ చర్యల వల్ల భవిష్యత్తులో ప్రకృతి సమతుల్యత దెబ్బతినే ప్రమాదం ఉందని పర్యావరణ ప్రేమికులు హెచ్చరిస్తున్నారు.

కొన్ని ప్రాంతాల్లో అనుమతులు లేకుండానే చింత, నేరేడు సేవచ్చేట్లు టేకు చెట్లను సైతం నరికివేస్తున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. అక్రమ కలప రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

అటవీ శాఖ, తనిఖీలు నిర్వహించి అక్రమ కలప దందాకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

# ఎల్కతుర్తిలో ఉత్సాహంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

## "హుస్నాబాద్ అంటే పొన్నం".. మంత్రిని కొనియాడిన ఇంద్రసేనారెడ్డి

ఎల్కతుర్తి మే 08,(జనసముద్రం)

పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్గేటి ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కూడలి వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎల్గేటి ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ, హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ విశేష కృషి చేశారని తెలిపారు. "హుస్నాబాద్ అంటే పొన్నం.. పొన్నం అంటేహుస్నాబాద్" అనే స్థాయిలో నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన నాయకుడు అని కొనియాడారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి రాష్ట్రానికి, నియోజకవర్గానికి మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్ గోడిశాల యాదగిరి గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్, సర్పంచులు బత్తిని రవీందర్ గౌడ్, ముప్పు శ్రీనివాస్, రాజు శ్రీకాంత్ రెడ్డి, గొల్లపల్లి సంపత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులి కృష్ణ, వీరమల్లు రంజిత్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు గోడిశాల నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# వెంకన్న భక్తులకు విస్తృత ఏర్పాట్లు.

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం
ప్రతినిధి సుబ్రహ్మణ్యం. మే.08.

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని శనివారం దర్శించుకోనున్న భక్తకోటికి శుక్రవారం విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి జరిగే ప్రత్యేక పూజలు, విశేషాభిసేకాలను నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే వేలాది భక్తులు విచ్చేస్తున్న ఈ ఆలయంలో మండు వేసవిలో భక్తులెవరూ ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చలువ పందిళ్లతో పాటు మంచినీరు, అన్నసమారాధన ఏర్పాట్లను బాపిరెడ్డి, భాస్కరమ్మ దంపతులు పర్యవేక్షిస్తున్నారు.



# ప్రభుత్వం నుండి రైతులుకు సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు అనుమతి

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు మే 9**

ఎమ్మిగనూరుమండల రైతులకు తెలియజేయడమేమనగా రైతులకు వ్యవసాయ పనిముట్లు ఇవ్వడానికి ప్రభుత్వం నుండి అనుమతి వచ్చినది కావున పనిముట్లు కావలసిన రైతులు మీ రైతు సేవ కేంద్రంలో దరఖాస్తు అప్లై చేసుకోవలెను 5 వ తేదీ నుండి 19 వ తేదీ వరకు దరఖాస్తు సమర్పణ, 20 తేదీ నుండి 22 వా తేదీ వరకు రైతులు మార్పులు చేర్పులు ప్రక్రియ, 23 తేదీ నుండి 25వ తేదీ వరకు లాటరీ ప్రక్రియ ద్వారా
దరఖాస్తుదారులను జిల్లా ఇన్చార్జి మంత్రి ఆమోదంతో లాటరీ ప్రక్రియ ద్వారా దరఖాస్తుదారులను ఎంపిక చేయబడును, ఎంపిక చేసిన రైతులను మే 26వ తేదీ నుండి జూన్ 6 వ తేదీ వరకు రైతులకు నాన్ సబ్సిడీ పోర్షన్ కట్టడానికి అవకాశం కల్పిస్తారు, 26-5-2026 వ తేదీ నుండి 26-6-2026 వరకు యంత్ర పరికరాలు రైతులకు డెలివరీ చేస్తారు,
సన్న కారు, ఎస్సీ మరియు ఎస్టీ రైతులకు 50 శాతం సబ్సిడీ, జనరల్ కేటగిరి రైతులకు 40 శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు ఇవ్వడానికి అనుమతులు వచ్చాయి..



వ్యవసాయ యంత్ర పరికరాలు ఏవనగా.
ట్రాక్టర్ పరికరాలు, విత్తడం, నాటడం, మరియు త్రవ్వే యంత్రాలు, స్ప్రేయర్లు, ట్రాక్టర్లు మరియు మినీ ట్రాక్టర్లు ( 40 HP లోపు), పవర్ టిల్లర్లు, హార్వెస్టింగ్ నూర్పిడి యంత్రాలు..తదితరపరికరాలు రైతులకు అందుబాటులో ఉన్నాయి.

**మండల వ్యవసాయ అధికారి.**
**ఎమ్మిగనూరు.**

## టీ జి ఎస్ ఆర్ టి సి ఎండి ని కలిసిన ఆర్టీసీ బహుజన యూనియన్ నాయకులు

## ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలి





**జనసముద్రం న్యూస్, మే8 సికింద్రాబాద్**

ఈరోజు "టి జి ఆర్ టి సి బహుజన వర్కర్స్ యూనియన్" తరపున ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్ ఆధ్వర్యంలో గౌడ రవి కిరణ్ (వర్కింగ్ ప్రెసిడెంట్), డి రామచంద్ర(ఉప ప్రధాన కార్యదర్శి), ఏ శ్రీనివాస్ (రాష్ట్ర కార్యదర్శి),సంతోష్కుమార్ లకావత్, J సత్యనారాయణ గౌడ్ లతో కూడిన బృందం ఎండి గారిని కలవడం జరిగింది.ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని, 24-04- 2026 రోజునాడు ప్రకటన చేయాలని ఒకవేళ కాని పక్షంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం రోజైన జూన్ 2 తేదీన అపాయింటెడ్ డేట్ ప్రకటించాలని కోరుతూ వినతిపత్రంతో పాటు కొన్ని విధి విధానాలు రూపొందించి, ఆ నివేదికను గౌరవ VC KMD గారికి ఇవ్వడం జరిగింది. అలాగే శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రతి ఉద్యోగి నుండి 300/- రూపాయలు మే నెల జీతం లో కటింగ్ చేసి ఆ కుటుంబానికి ఇవ్వాలని లేఖ ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా MD గారుBWU నివేదికను పరిశీలించి ప్రభుత్వంనకు తగు చర్యల నిమిత్తం పంపించి మావంతుగా యాజమాన్య పరంగా విలీనమునకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో G సురేఖ,తిరుపతయ్య,బి శ్రీనివాస్ గౌడ్ , టి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెల్లు గంగరాజు (పోలీస్)ని పరామర్శించిన డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 8**

లక్కిరెడ్డిపల్లి మండలం గద్దగుండ్ల రాచపల్లి కి చెందిన చెల్లు గంగరాజు భార్య చెల్లు లక్ష్మీకళ గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో స్వర్గస్తులైన సందర్భంగా... ఈరోజు వారి నివాసం కు వచ్చి వారిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ , గంగమ్మ ఆలయ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు యాదవ్, దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు, గవర్నమెంట్ హాస్పిటల్ కమిటీ సభ్యులు వెంకటరామరాజు, సర్పంచ్ లక్ష్మీనారాయణ, కావలి ఆంజనేయులు,బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, యోగంజిల్ రెడ్డి, గంగయ్య, తెలుగు యువత ధర్మారెడ్డి, టిడిపి నాయకులు,కార్యకర్తలు,తదితరులు ఉన్నారు

## పన్నుల రాయితీ వసూళ్లకు అపూర్వ ప్రజా స్పందన

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజవర్గం**
**ప్రతినిధి సుబ్రహ్మణ్యం. మే.08.**

ఇంటి పన్నుల సేకరణలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 5శాతం రాయితీకి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ తెలిపారు.
శుక్రవారం మండలంలోని డోకిపర్రు గ్రామంలో 20262027 సంవత్సరానికి గాను పన్ను సేకరణలో ఆయన పాల్గొన్నారు. పన్నుపై 5% తగ్గింపు గురించి ఆయన వివరించి పన్నుల సేకరణ చేశారు.



గ్రామ కార్యదర్శి డి.ఫణిదీప్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# లక్కిరెడ్డిపల్లెలో కిషోర్ వికాసం కార్యక్రమం





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 8**

మే 1 నుండి జూన్ 9 వరకు జరిగే కిషోరి వికాసం కార్యక్రమంలో భాగంగా లక్కిరెడ్డిపల్లి సచివాలయం 1 పరిధిలో ఉన్నటువంటి కిషోరి బాలికలను వారి తల్లిదండ్రులను సమావేశపరచి ఆరోగ్యమేల మరియు అనీమియాపై అవగాహన కార్యక్రమాన్ని ఐసిడిఎస్ వారు నిర్వహించారు అనీమియా( రక్తహీనత) వచ్చిన తర్వాత కంటే రాక మునిపే నివారించుకోవాలని సూచించారు కిషోరి బాలికలు ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, కర్బుజాలు బెల్లం, పౌష్టికరమైన ఆహారం తీసుకోవడం వలన రక్తహీనత రాదని తెలియ జేశారు తల్లిదండ్రులు కూడా పిల్లలకు మంచి బలియమైన ఆహారాన్ని అందించాలని ఎందుకంటే రాబోయే తరానికి కాబోయే తల్లులు వారే అని సూచించారు

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, కిషోర్ ఈ బాలికలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఆకట్టుకున్న కళారూపాల ప్రదర్శనలు

**జనసముద్రం న్యూస్,ఆరిలోవ,విశాఖపట్నం,మే9**

ఈరోజుతేది 07.05.2026 అల్లూరి సీతారామరాజు 102వ వర్ధంతి సందర్భంగా అల్లూరి
సీతారామరాజు విజ్ఞాన కేంద్రం మరియు గురజాడ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో BNR నగర్,ఆరిలోవ నందు సాయంత్రం 5 గంటలకు మన్యం వీరుడు అల్లూరి సితారామరాజు వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామపెద్దలు, యువత, మహిళలు, విద్యార్థులు 300 మంది పైగా పాల్గొన్నారు.
ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి G.S.రాజేశ్వరరావు, అ ల్లూరి సీతారామరాజు విజ్ఞాన. ,.
కేంద్రం కార్యక్రమాల ఇంచార్జి సభను ప్రారంభిస్తూఅల్లూరి దేశభక్తిని,పోరాటపటిమను కొనియాడుతూ దాన్ని మీరందరూ పినికి
పించుకోవాలని కోరారు
ఈసందర్భంగా నిర్వహించిన"మీ ఇంటిముందు మీ ఇంటి ముందు మీ ముగ్గు" పోటీలలో 80 మంది పైగా మహిళలు పాల్గొని బి. ఎన్. ఆర్ నగర్ కి సంక్రాంతి శోభ వచ్చిందా అన్నట్లు రంగరంగ వైభవంగా రంగవేల్లు వేసి మురిపించారు. తదుపరి సామాజిక, దేశభక్తి అంశాలపై ప్రదర్శించిన నృత్యాలు, కోలాటం, వినోదాత్మక స్కిట్ లు ప్రేక్షకులను అలరించాయి.
గురజాడ సాంస్కృతిక వేదిక అధ్యక్షులు పి.వీ. రమణ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు ఆశయాలు, యువత ఆదర్శంగా తీసుకోని మంచి పౌరులుగా రూపుదిద్దుకొని సమాజసేవ చేయాలని చెప్పారు .
కార్యదర్శి దండు నాగేశ్వరరావు మాట్లాడుతూ అల్లూరిని స్మరించుకుంటూ వారి ఆశయాలను, దేశభక్తిని అలవర్చుకుని మతసామరస్యంతో
నడుచుకుంటూ, ప్రజాస్వామ్యానీ కాపాడాలని కోరారు.
గ్రామపెద్దలు శ్రీ నరేంద్ర తదితరులు మరియు వాకర్స్ ఇంటర్నేషనల్, డిస్ట్రిక్ట్ 101 గవర్నర్ శ్రీ RRS మహేష్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ద్వారా యువత చైతన్యం అవుతారని, చక్కని



కార్యకమము జరిపినందుకు అభినందించారు.
పోటీలలో విజేతలకు బహుమతులు, పాల్గొన్న అందరికీ జ్ఞాపికలు అందించడం జరిగింది
చివరిగావేదికకోశాధికారి RSR మూర్తి మాట్లాడుతూ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన గ్రామ పెద్దలకు, ముఖ్యంగా ఎక్కువ పోటీలులలో పాల్గొన్న మహిళకు, విద్యార్థులు ధన్యవాదాలు తెలపడంతో పాటు రక్తదానంచేయండి,
అవయవదానం ప్రోచహించడని కోరడంతో సభ ముగింపు జరిగింది

## ఎక్సైజ్ సీఐ రమేష్ రెడ్డి అండదండలతో బెల్ట్ షాపుల దందా..

## - ఒకటో తారీకు నుంచి 15వ తారీఖు వరకు గుట్టు చప్పుడు కాకుండా ముడుపులు వసూళ్లు.

**జనసముద్రం ఎమ్మిగనూరు న్యూస్, ప్రతినిధి మే 9**

నందవరం మండలంలో అక్రమ మద్యం విక్రయాల పై ఆరోపణలు ఎమ్మిగనూరు నియోజకవర్గంలో బెల్ట్ షాపుల వ్యవహారం చర్చనీయాంశం నందవరం మండలంలో బెల్ట్ షాపుల దందా రోజురోజుకు విస్తరిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.
ముఖ్యంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలో గ్రామాల వారీగా అక్రమ మద్యం విక్రయాలు బహిరంగంగానే కొనసాగుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి.
కొంతమంది ఎక్సైజ్ అధికారుల ప్రోత్సాహం, నిర్లక్ష్యం వల్లే బెల్ట్ షాపులు యథేచ్ఛగా నడుస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.
గ్రామాల్లో రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా



మద్యం విక్రయాలు జరుగుతుండటంతో యువత మద్యం బారిన పడుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది.
పలు గ్రామాల్లో అధికారులకు సమాచారం ఇచ్చినా చర్యలు తీసుకోవడంలేదని స్థానికులు మండిపడుతున్నారు. కొందరు నిర్వాహకులు అధికారులతో సంబంధాలు పెట్టుకుని అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారనే ప్రచారం కూడా సాగుతోంది.
బెల్ట్ షాపుల కారణంగా కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు,శాంతిభద్రతల సమస్యలు పెరుగుతున్నా యని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ మద్యం విక్రయాలపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## దీక్షిత ప్రతిభకు కాంగ్రెస్ నాయకుల ఘన సన్మానం

## కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు : శీలం అనిల్ కుమార్

**ఎల్కతుర్తి మే 08 ,(జనసముద్రం)**

పదో తరగతి ఫలితాల్లో సెయింట్ థామస్ ఆల్టిట్యూడ్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని జనగాని దీక్షిత 516 మార్కులు సాధించి మండల స్థాయిలో అగ్రస్థానంలో నిలిచింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, గౌడ సంఘం ప్రతినిధులు ఆమెను శాలువాతో సత్కరించి అభినందించారు.
విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివితే, ఉపాధ్యాయుల కృషి మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని కాంగ్రెస్ నాయకులు శీలం అనిల్ కుమార్ పేర్కొన్నారు.జనగాని దీక్షిత తండ్రి రాజు మాట్లాడుతూ, తమ కుమార్తెను ప్రోత్సహించిన సెయింట్ థామస్ ఆల్టిట్యూడ్ విద్యాసంస్థ అధ్యాపక బృందానికి, చైర్మన్ కార్తీక్ రావుకు,
అలాగే అభినందించేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శనిగరపు వెంకటేశ్ స్వరూప, మార్కెట్ డైరెక్టర్ గోడిశాల రాజయ్య, శ్రీపతి బుచ్చి రాములు, ప్రకాష్ గౌడ్, మొదటి వార్డు సభ్యుడు సాహూ, కాంగ్రెస్ యువ నాయకుడు గోడిశాల అర్జున్, గోడిశాల వినయ్, కోరేపున్నం, కడారి సురేందర్, గౌడ సంఘం అధ్యక్షుడు గోడిశాల కుమారస్వామి,



క్యాషియర్ శ్రీపతి సదానందం, కళ్ళుగీత కార్మిక మండల అధ్యక్షుడు జనగాని లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి బత్తిని శ్రీనివాస్, గౌడ సంఘ నాయకులు జనగాని సురేష్, సీనియర్ జర్నలిస్టు కిష్టయ్య, ఆంధ్రప్రభ జర్నలిస్ట్ జనగాని ప్రవీణ్ గౌడ్, వీడియో జర్నలిస్టు కందుకూరి మహేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం పేరుకే జిల్లా... అభివృద్ధి మాత్రం డొల్ల

## జిల్లాలో మాఫియాల రాజ్యం పెరిగిందని కాంగ్రెస్ విమర్శ

**మార్కాపురం, మే 8 (జన సముద్రం న్యూస్)**

మార్కాపురం నూతన జిల్లాగా ఏర్పడి ఐదు నెలలు పూర్తవుతున్నా జిల్లాకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా ఆరోపించారు. పేరుకే మార్కాపురం జిల్లా అని, అభివృద్ధి మాత్రం పూర్తిగా డొల్లగా మారిందని విమర్శించారు. శుక్రవారం మార్కాపురం ప్రెస్క్లబ్లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.
జిల్లా స్థాయిలో ఏర్పాటు కావాల్సిన పలు శాఖల కార్యాలయాలు ఇప్పటికీ ప్రారంభం కాలేదని, శాంతిభద్రతలను పర్యవేక్షించాల్సిన ఎస్పీ పోస్టు కూడా ఖాళీగానే ఉందన్నారు. రెవెన్యూ శాఖలో అనేక ఖాళీలు కొనసాగుతున్నాయని, విద్య, వైద్యం, పంచాయతీరాజ్ శాఖలు ఇన్చార్జిల పాలనలో నడుస్తున్నాయని తెలిపారు.
మార్కాపురం జిల్లా సాధన కోసం 65 రోజుల పాటు అన్ని రాజకీయ పక్షాలు, ప్రజాసంఘాలు కలిసి ఉద్యమించాయని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం జిల్లాలో భూకబ్జాలు, ల్యాండ్ మాఫియా, మైనింగ్ మాఫియా, రేషన్ మాఫియా, లిక్కర్ మాఫియా కార్యకలాపాలు పెరిగిపోవడం ఆందోళన
కలిగిస్తోందన్నారు.
ప్రతి సోమవారం నిర్వహించే జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ను మార్కాపురం పట్టణానికి దూరంగా ఉన్న కలెక్టరేట్లో కాకుండా ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించాలని కాంగ్రెస్ ప్రతినిధి బృందం ఇప్పటికే




కలెక్టర్ను కోరిందన్నారు.
అయినప్పటికీ ఇప్పటివరకు చర్యలు లేకపోవడం బాధాకరమన్నారు. ప్రజల సౌకర్యార్థం వెంటనే ఆర్డీవో కార్యాలయంలోనే గ్రీవెన్స్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.
ప్రభుత్వ భూములు, పేదల భూములు కబ్జాలకు గురికాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కొండలను తవ్వి గ్రావెల్ తరలింపును అరికట్టాలని డిమాండ్ చేశారు. అలాగే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయడానికి తక్షణమే నిధులు విడుదల చేయాలని కోరారు. నాలుగు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తేనే ప్రాజెక్టు పూర్తి అవుతుందని పేర్కొన్నారు.
నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.
జూన్ నాటికి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పిన నారా చంద్రబాబు నాయుడు తన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. గత 30 ఏళ్లుగా ఇదే హామీ ఇస్తూ పశ్చిమ ప్రాంత ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రాజెక్టుకు వెంటనే నిధులు కేటాయించకపోతే వైఎస్ షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం కేంద్రంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.
ఈ సమావేశంలో షేక్ మహబూబ్ వలి, షేక్ ఇమ్రాన్, షేక్ రెహనాబాను, సామ్యూల్, గోపాల్రెడ్డి, షేక్ అల్తాఫ్ బాషా, సుభాని తదితరులు పాల్గొన్నారు.


జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
విలేఖరులు కావలెను
http://www.janasamudram.com
జనసముద్రం న్యూస్ పత్రిక లో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ
జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..
Save Farmers
JANASAMUDRAM.COM
సంప్రదించండి..
9494184136

# మరుగునపడిన అభివృద్ధి పరుగులు పెడుతోంది..!

- వచ్చే ఏడాదికి ప్రతి ఇంటికి తాగునీరు అందజేస్తాం..!
- సమస్యరహిత పట్టణంగా మాచర్లను తీర్చుతాం..!
- 3,4వ వార్డుల్లో ఎమ్మెల్యే జూలకంటి సుడిగాలి పర్యటన..

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మే 08**

రెండు దశాబ్దాలుగా రాక్షసులు రాజ్యమేలిన మాచర్లలో మరుగునపడిన అభివృద్ధి పరుగులు పెడుతోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. శుక్రవారం పట్టణంలోని 3,4వ వార్డుల్లో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేసి, స్థానికులతో ముఖాముఖి నిర్వహించారు. వార్డుల్లో సమస్యలను స్వయంగా పరిశీలించి, మున్సిపల్, సచివాలయం అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం వార్డులో పలు అభివృద్ధి పనులకు సంబంధించి తయారు చేసిన ప్రణాళికలపై సమీక్షించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలతో ఆయన మాట్లాడుతూ.. గడిచిన 20 ఏళ్లుగా మాచర్ల నియోజకవర్గం అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని, ప్రజాధనాన్ని దోచుకుని దుర్వినియోగం చేయడం తప్ప.., పిన్నెల్లి సోదర్లు చేసిన మంచేమీ లేదని వివరించారు. వైసీపీ ప్రభుత్వ హయంలో





మున్సిపాలిటీని అప్పులు పాలు చేసి వెళ్లిపోతే, ఆ అప్పులను తీర్చుతూ.., ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన రూ.50 కోట్ల నిధుల హామీతో అన్నీ వార్డుల్లో పెద్దఎత్తున అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు.

**వచ్చే ఏడాది ప్రతి ఇంటికి తాగునీరు అందజేస్తాం..!**

వచ్చే ఏడాది నాటికి ప్రతి ఇంటికి తాగునీరు అందించే బాధ్యతను తీసుకుంటున్నామని ఎమ్మెల్యే జూలకంటి ప్రజలకు హామీ ఇచ్చారు. అమృత్ స్కీం ద్వారా రూ.126 కోట్లతో మున్సిపాలిటి పరిధిలో ఇంటింటికీ ట్యాప్ ద్వారా శుద్ధ జలాలను అందిస్తామన్నారు. సమస్యల రహిత పట్టణంగా మాచర్లను తీర్చిదిద్దడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన చెప్పుకొచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, టీడీపీ పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, పార్టీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు, మద్దిగపు చిన వెంకటరామిరెడ్డి, యెనుముల కేశవరెడ్డి, కొమెర శివ, ఖలీల్, ఆవుల వెంకటేశ్వర్లు, కందుల నారాయణ రెడ్డి, షేక్. జానీ, నల్ల మస్తాన్, కొప్పుల గోపి, పిచ్చయ్య, కొండలు తదితరులు పాల్గొన్నారు.

# నాగన్న సత్రం నూతన ధర్మకర్తలి ప్రమాణస్వీకారం.


**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం.మే.08.**

గుడివాడ పట్టణం బంటుమిల్లి రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ దేవరకొండ నాగన్న బ్రాహ్మణ అన్నదాన సత్రమునకు ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీయుత కమిషనర్ వారి ఉత్తర్వుల మేరకు నూతన ధర్మకర్తల మండలి నియామకము మరియు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం గుడివాడ దేవాదాయ శాఖ తనిఖీ దారు శ్రీ ఉయ్యూరు సుధాకర్ మరియు సంస్థ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు సమక్షంలో జరిగినది.

ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా గుడివాడ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ వెనిగండ్ల రాము మరియు ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు , గుడివాడ నియోజకవర్గ జనసేన ఇన్చార్జి శ్రీ బురగడ్డ శ్రీకాంత్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు విచ్చేసి ఉన్నారు.

తొలుత ముఖ్య అతిథులను వేదమంత్రోచరణ ద్వారా మేల తాళములతో పూర్ణకుంభం ద్వారా సదరు సత్రమునకు సాదరముగా స్వాగతం పలికి దుశాలువాతో సత్కరించియున్నారు. వెనిగండ్ల రాము





నూతనంగా నియామకమైన ధర్మకర్తల మండల సభ్యులచే ఈప్రమాణ స్వీకార కార్యక్రమంలో నిర్వహించి యున్నారు. తదనంతరం ధర్మకర్తల మండలి సభ్యులలో ఒకరిని చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నుకునే కార్యక్రమాన్ని నిర్వహించి ఉన్నారు. ధర్మకర్తల మండలి చైర్మన్ గా ప్రముఖ హోమియోపతి వైద్యులు శర్మ ధర్మకర్తల మండలి సభ్యులుగా దాలిపర్తి దుర్గాప్రసాద్, పరిమి లక్ష్మి శ్రీనివాస రావు, పులవర్తి వర లక్ష్మి, ఉచ్చుల రాజేశ్వరి, కారుమూరి స్వాతి, దసిక హేమలత, విన్నకోట బోసు బాబు, పులిపాలుపుల యల్లయ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి అత్యధిక ప్రతిభ కనబరాచిన చి. వట్టెం హర్షితకు సంస్థ తరుపున 5116/-రూ మరియు బ్రాహ్మన సంఘం తరపున 10,000/-నగదు ప్రోత్సాహం ముఖ్య అతిధులు చేతుల మీదుగా అందించి యున్నారు అని ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం వంద్రపూడి కార్యనిర్వాహన అధికారి పి. వి. ఎం.ప్రసాదరావు, దింట్యాల రాంబాబు , పెద్దు వీరభద్ర రావు చేకూరు జగన్మోహన్ రావు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొండలమ్మ కపతో గుడివాడ మరింత అభివద్ధి చెందాలి

- గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము
- వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో 14 షాపుల కాంప్లెక్స్ ప్రారంభం
- దాతల సహకారంతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము
- అమ్మవారికి ప్రత్యేక పూజలు వేద పండితుల ఆశీర్వచనం పొందిన ఎమ్మెల్యే
- దేవాలయాల అభివద్ధిలో దాతల భాగస్వామ్యం అభినందనీయం:ఎమ్మెల్యే రాము

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం.మే.08.**

మండలంలోని వేమవరంలో మహిమాన్వితమైన శ్రీ కొండలమ్మ అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. అమ్మవారి కపతో గుడివాడ మరింత అభివద్ధి చెందాలని ఆయన అమ్మవారిని ప్రార్థించారు.

కష్ణాజిల్లాలో ప్రసిద్ధిగాంచిన గుడ్లవల్లేరు మండలం వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన 14 షాపుల షాపింగ్ కాంప్లెక్స్ భవనాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే రాము శ్రీ కొండలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.





అమ్మవారి దివ్య అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా విరాజిల్లాలని ప్రార్థించారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యేకు వేదఆశీర్వచనాలుఅందించగా,ఆలయ సంప్రదాయం ప్రకారం దేవాదాయ శాఖ అధికారులు ప్రసాదాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ, 'దేవాలయాలు మన సంస్కతి, సంప్రదాయాలకు నిలయాలన్నారు. అమ్మవారి సన్నిధిలో ఈ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. దేవాలయాల అభివద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనీ,ఇందులో దాతల భాగస్వామ్యం అభినందనీయమన్నారు. 14 దుకాణాల నిర్మాణానికి సహకరించిన దాతలందరికీ అమ్మవారి కప ఎల్లప్పుడూ ఉంటుంది' అని అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు తన సంపూర్ణ సహకారంఎల్లప్పుడూఉంటుందని, నియోజకవర్గంలో దేవాలయాల అభివద్ధికి ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఏపీ ఎస్డబ్ల్యుసి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి,కొండలమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్ ఈడే మోహన్, దేవస్థానం ఈవో ఆకుల కొండలరావు, గుడ్లవల్లేరు మండల టిడిపి అధ్యక్షుడు పోలవరపు వెంకటరావు, టిడిపి నాయకులు సాయన పుష్పవతి ,వల్లభనేని రంగబాబు, కొడాలి రామరాజు, వీరమాచనేని శివప్రసాద్, వెనిగళ్ళ నాగేశ్వరరావు, మల్లీపెద్ది సుబ్రమణ్యం,ఈఇ ఆంజనేయులు, పామర్తి సత్తిబాబు, గరికిపాటి బ్రదర్స్, పిచ్చేశ్వరరావు, పెన్నేరు రమేష్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తోట చిన్నారి, అడపా బాబి, చిట్టి బొమ్మ రాజు, తోట మల్లికార్జునరావు, నవాబు, రామారావు, కంచర్ల ప్రకాష్, బొల్లా శివ, సాయి, చిట్టిబాబు, ముద్రాల నరేష్, బాగోలు అనిల్,దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ప్రత్యేక నోడల్ అధికారిగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెల్లూరు, మే 8, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

సచివాలయంలో నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సదస్సు 4.7 భాగంగా బెస్ట్ ప్రాక్టీసెస్ లో గుర్తించిన తొమ్మిది విభాగాలకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ను ల్యాండ్ డిస్ప్యూటీ రిజాల్వ్ చేసే విధానికి ప్రత్యేక నోడల్ అధికారిగా నియమించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ లిటిగేషన్ లేకుండా భూవివాదాలను పరిష్కరించే చతురత, మాటకరితనం హిమాన్షు శుక్లా సొంతమని దానిని గుర్తించి ప్రత్యేక నోడల్ అధికారిగా నియమించడం జరిగిందన్నారు. గుర్తించిన తొమ్మిది విభాగాలలో బెస్ట్



ప్రాక్టీస్ ను అమలుపరిచేందుకు జిల్లా కలెక్టర్లను నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందని ముఖ్యమంత్రి వెల్లడించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సమావేశం



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మే 8**

సభ్యులకు జిల్లాలోని మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, కార్పొరేషన్లలో వార్డులు ప్రక్రియపై నాయకులకు సూచనలు చేసిన ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ . ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కొడుకులపూడి గోవిందరావు .

ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ నుంచి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ మేక ఈశ్వరయ్య చింతలపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ చీదరాల దుర్గాపార్వతిమధుబాబు జంగారెడ్డిగూడెం పట్టణ జనసేన పార్టీ నాయకులు వార్డు కౌన్సిలర్ వలవల తాతాజీ పాల్గొనడం జరిగింది...

# టెన్త్ ఫలితాల్లో ప్రతిభ చూపిన...

# నాగేటి అనిల్ ని అభినందించిన ఆలిండియా కోలి సమాజ్ సభ్యులు

**జనసముద్రంన్యూస్, కారంపూడి, మే 8 ;**

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణానికి చెందిన నాగేటి రామారావు, శ్రీమతి కోటేశ్వరి దంపతుల కుమారుడు నాగేటి అనిల్ వీరేంద్ర 10వ తరగతి పరీక్షా ఫలితాలలో 600/535 మార్పులు సాధించిన సందర్భంగా ఆలిండియా కోలి సమాజ్ ఆధ్వర్యంలో అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పేటసన్నిగండ్ల మాజీ సర్పంచ్ సంబరౌతు పూర్ణయ్య ముదిరాజ్, తోకల శ్రీనివాసరావు ముదిరాజ్ (మహాసభ నాయకులు), నాగేటి పుల్లయ్య (పట్టణ ముదిరాజ్ నాయకులు) పాల్గొన్నారు అని ఆల్ ఇండియా కోలి సమాజ్ రాష్ట్ర కార్యదర్శి (ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ సంక్షేమ సంఘం)





తూము శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు.

# రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం, పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ,





**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 8, 2026:**

తెలంగాణరాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని, రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా జరిగిన ప్రమాదంలో గోడ కూలి రైతులకు మృతి చెందగా ఆ ప్రదేశాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, లక్షెట్టిపేట తహసిల్దార్ దిలీప్ కుమార్, డి సి సి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. అకాల వర్షం కారణంగా లక్షెట్టిపేట మండలం కొత్తూరు లోని కొనుగోలు కేంద్రంలో జరిగిన ప్రమాదంలో రైతులు మృతి చెందడం బాధాకరమని తెలిపారు. రైతు సమస్యల పరిష్కారంలో భాగంగా రవాణా ప్రక్రియలో లారీ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని, కొత్తూరు కొనుగోలు కేంద్రానికి సంబంధించిన ధాన్యాన్ని నెల్కివెంకటాపూర్ లోని గోదాముకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అకాల వర్షం కారణంగా ప్రమాదంలో మృతి చెందిన కొత్తూరు గ్రామానికి చెందిన వెంకటేష్, గంపలపల్లి గ్రామంలోని ఒకే కుటుంబానికి చెందిన తండ్రి కొడుకులు తనుగుల నాగరాజు, అభిరామ్ కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం దండేపల్లి మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన నెల్కి లచ్చన్న కుటుంబాన్ని జిల్లా కలెక్టర్, దండేపల్లి మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే లతో కలిసి పరామర్శించి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

అంతకుముందు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, లక్షెట్టిపేట మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి మండలంలోని మిట్టపల్లి లో గల శ్రీరామకృష్ణ ట్రేడర్స్ రైస్ మిల్లును సందర్శించి అక్కడ నెలకొన్న లారీ ధాన్యం దిగుమతి, హమాలీల సమస్యను పరిష్కరించే దిశగా వారితో సమీక్షించారు. ప్రభుత్వం లారీలతో పాటు ట్రాక్టర్ల ద్వారా ధాన్యం రవాణాకు అవకాశం కల్పించిందని, లారీల నిర్వాహకులు సహకరించాలని, ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతంగా జరిగేలా హమాలీలు కలిసి రావాలని తెలిపారు. ఈ నేపథ్యంలో హమాలీలు, లారీల నిర్వాహకులు జిల్లా కలెక్టర్ చెప్పిన అంశాలను అంగీకరించడంతో పరిస్థితి అనుకూలంగా మారింది.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram